# పాదయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం..

**- డిసిసి అధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్ - పాదయాత్ర నిర్వహణపై పార్టీ కార్యాలయంలో సమావేశం**


మాట్లాడుతున్న డిసిసి అధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 03 ప్రభాతవార్త :** స్వాతంత్రం సిద్దించి 75 ఏళ్ల పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల తొమ్మిదవ తేదీ నుండి 15 వరకు 75 కి.మీ. పాదయాత్ర చేపట్టనున్నట్లు డిసిసి అధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం పాదయాత్ర నిర్వహణ కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల్ మాట్లాడుతూ 75 ఏళ్ల స్వాతంత్ర వేడుకలను కాంగ్రెస్ పార్టీ యాత్రతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఈనెల 9వ తేదీన జాతీయ జెండా ఆవిష్కరణ ఉంటుందని, అనంతరం పట్టణంలోని అన్ని వీధుల గుండా 15 కి.మీ. పాదయాత్ర చేపడతామని తెలిపారు. ఈ పాదయాత్రలో పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అధిక ధరలు, డీజిల్, గ్యాస్ సిలిండర్ల ధరల పెంపును నిరసిస్తూ ఈనెల 5వ తేదీన జిల్లాలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో నిరసన కార్యక్రమం చేపట్టాలని కోరారు. సమావేశంలో జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్, టిపిసిసి సంయుక్త కార్యదర్శి ప్రదీప్‌గౌడ్, డిసిసి ఉపాధ్యక్షులు చంద్రకుమార్‌గౌడ్, సంజీవ ముదిరాజ్, మీడియా సెల్ కన్వీనర్ సిజె బెనహర్, జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షుడు జహీర్ అక్తర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, నాయకులు సిరాజ్ ఖాద్రి, వెంకట్‌రెడ్డి, సాయిబాబా, కంచిమి లక్ష్మణ్, నాగిరెడ్డి, అజ్మత్ అలీ, అవెజ్, అబ్దుల్ హక్, అబు బకర్, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్లు, పాలకవర్గం పనితీరు పట్ల ప్రశంసలు..

**వ్యాపార సముదాయాలను ప్రారంభించిన వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**


వ్యాపార సముదాయాలను ప్రారంభిస్తున్న మంత్రి కలెక్టర్

**పెబ్బేరు,ఆగస్టు 03 ప్రభాతవార్త:** వ్యవసాయం చేసే రైతులకు లాభసాటిగా మారెందుకు తెలంగాన ప్రభుత్వం కృషి చేస్తుంది అని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు . బుధవారం పురపాలక కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో రూ.75 లక్షలతో నిర్మించిన అదనపు వ్యాపార సముదాయాలను మంత్రి ప్రారంభించారు . ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ మార్కెట్ యార్డులను రైతులకు సౌకర్యంగా ఏర్పాటు చేసిందన్నారు . పంట పండించే రైతు మార్కెట్లో నేరుగా ధాన్యం విక్రయించే అవకాశం కల్పించిందని అన్నారు . మార్కెట్ ఆర్థికంగా అదనంగా అభివృద్ధి చేసేందుకు వ్యాపార సముదాయాలను నిర్మించిందన్నారు . గతంలో సబ్ మార్కెట్ యార్డుకే పరిమితమైనప్పటికీ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక స్వయంప్రతిపత్తి కల్పించామన్నారు.ఎస్టీ మహిళలకు సైతం రిజర్వేషన్ లు తీసుకొచ్చిన ఘనత కేసీఆర్ కి దక్కిందన్నారు . 2 ఏళ్ల పాటు మహిళా చైర్మెన్ ఎస్టీగా శ్యామల మన్యం విద్యావంతురాలు కొనసాగడం పాలకవర్గం కూడా అభివృద్ధిలో సహకరించడం ఆశించదగ్గ విషయం అన్నారు . అనంతరం పదవి కాలం పూర్తి అవుతున్నందున పాలకవర్గం తరుపున చైర్మెన్ కు శాలువా పూలమాలతో మంత్రి సత్కరించారు . పాలకవర్గం కూడా మంత్రికి, కలెక్టర్ కు ఘనంగా సన్మానం చేశారు . ఈ కార్యక్రమంలో మార్కెట్ పాలకవర్గంతో పాటు మున్సిపల్ చైర్‌పర్సన్ ఎద్దుల కరుణశ్రీసాయి, వైస్ చైర్మెన్ కర్రి స్వామి, జడ్పీటీసీ పెద్దింటి పద్మావెంకటేష్, పురపాలక కౌన్సిలర్లు మార్కెట్ జిల్లా అధికారులు టీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత..

**- జిల్లా ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు**

**- హరితహారంలో భాగంగా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో మొక్కలు నాటిన ఎస్పీ**

**- వికారాబాద్ జిల్లా ఎస్పీకి గ్రీన్ ఛాలెంజ్ విసిరిన జిల్లా ఎస్పీ**


మొక్కలు నాటుతున్న జిల్లా ఎస్పీ

**నారాయణపేట,ఆగస్టు 3 ప్రభాతవార్త :** పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఇందుకోసం అందరు మొక్కలు నాటాలని జిల్లా ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు అన్నారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని పరేడ్ గ్రౌండ్‌లో ఎస్పీ, పోలీస్ సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం ప్రతిష్టాత్మకంగా ఈ హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో మొక్కలు నాటాలని చెప్పారు. చెట్లను మానవాళి అవసరాల కోసం నరికివేయడం అందుకనుగుణంగా మొక్కల పెంపకం చేపట్టకపోవడం కారణంగా కరువు పరిస్థితులు ఏర్పడుతున్నాయని అందువల్ల ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటడం ఒక సామాజిక బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. ప్రాణాధారమైన మొక్కలు నాటి సంరక్షించడం ద్వారా సకాలంలో రుతుపవనాలు రావడమే కాకుండా సమృద్ధిగా వర్షాలు కురుస్తాయని చెప్పారు. హరితహారంలో ప్రతి పౌరుడు భాగస్వామ్యం కావడం ద్వారా భావితరాలకు కాలుష్య రహితమైన వాతావరణం అందించాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు.

**గ్రీన్ ఛాలెంజ్ విసిరిన ఎస్పీ...**ఎంపి సంతోష్‌కుమార్ కొనసాగిస్తున్న గ్రీన్ ఛాలెంజ్‌ను స్ఫూర్తిగా తీసుకుని జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ బి. శ్రీనివాస్‌రెడ్డి విసిరిన గ్రీన్ ఛాలెంజ్‌ను స్వీకరించిన జిల్లా ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు మొక్కలు నాటారు. అనంతరం వికారాబాద్ జిల్లా ఎస్పీ ఎన్. కోటిరెడ్డి ఐపిఎస్‌కు గ్రీన్ ఛాలెంజ్ విసిరారు. మొక్కలు నాటి హరితహారం కార్యక్రమాన్ని కొనసాగించాల్సిందిగా జిల్లా ఎస్పీ కోరారు. కార్యక్రమంలో డీఎస్పీలు కె. సత్యనారాయణ, వెంకటేశ్వర్‌రావు, ఆర్ఐ రాఘువరావు, సిఐ శ్రీకాంత్‌రెడ్డి, సూపరింటెండెంట్ శంకర్‌లాల్, ఎస్సైలు సురేష్‌గౌడ్, శంషొద్దిన్ , శివనాగేశ్వర్‌నాయుడు, వసంత, సునిత, డిపిఓ స్టాఫ్, ఎస్పీ స్టాఫ్, ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీస్ సిబ్బంది, స్పెషల్ పార్టీ, హోంగార్డు అధికారులు పాల్గొని మొక్కలు నాటారు.

## హెచ్ఆర్ఎంఎస్ ఆన్‌లైన్ సర్వీస్ రిజిస్టర్‌ను అధికారులు అనుకరించాలి

**- జిల్లా ఎస్పీ రంజన్ రతన్‌కుమార్**


సమీక్షలో మాట్లాడుతున్న ఎస్పీ

**గద్వాల, ఆగస్టు 3, ప్రభాతవార్త:** హెచ్ఆర్ఎంఎస్ ఆన్‌లైన్ సర్వీస్ రిజిస్టర్‌ను సిబ్బంది, అధికారులు తప్పకుండా అనుకరించాలని, సిబ్బంది తమ సర్వీస్‌కు సంబంధించి వివరాలు ఎప్పటికప్పుడు తెలుసుకోవడంతోపాటు తమ గ్రీవెన్స్‌ను కూడా ఎంట్రీ చేసుకోవచ్చుని జిల్లా ఎస్పీ రంజన్ రతన్‌కుమార్ తెలిపారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని సమావేశ హాల్‌లో జిల్లా ఎస్పీ జిల్లా అదనపు డీఎస్పీ,ఎస్బి,డీసీ ఆర్బి, ఐటి, కంట్రోల్‌రూమ్, డిపిఓ కార్యాలయ సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ శాఖ సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని హెచ్ఆర్ఎంఎస్ అప్లికేషన్‌లో పోలీస్ అధికారులు, సిబ్బంది లాగిన్ అయ్యి తమ సర్వీస్‌కు సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చన్నారు. అధికారులు, సిబ్బంది అప్లికేషన్‌ను అనుసరించడంలో ప్రోత్సహించేందుకు హెచ్ఆర్ఎంఎస్‌ను వర్టికల్‌గా రూపొందించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ఈ నెల ఎంత మంది సిబ్బంది, అధికారులు తమ సర్వీస్‌కు సంబంధించి వివరలు హెచ్ఆర్ఎంఎస్‌లో లాగిన్ అయ్యి తెలుసు కుంటున్నారో దాని ఆధారంగా హెచ్ఆర్ఎంఎస్ వర్టికల్‌లో జిల్లా స్థాయి పర్ఫార్మెన్స్ ఆధారపడి ఉంటుందన్నారు. ఆయా సెక్షన్లకు సంబంధించి హెచ్ఆర్ఎంఎస్‌లో సిబ్బందికి సంబంధించి ఎలాంటి పెండింగ్ లేకుండా చూసుకోవాలని అడ్మినిస్ట్రేషన్ అధికారులకు, సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ రాములునాయక్, కార్యాలయ ఎఓ సతీష్‌కుమార్, డిసి ఆర్బీ ఇన్‌స్పెక్టర్ శివకుమార్, సూపరింటెండెంట్ నయిమ్, నాగేందర్, ఎస్బి, డీసీఆర్బీ, ఐటి, డిపిఓ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి ఫలాలు క్షేత్రస్థాయిలో లబ్దిదారులకు అందించాలి

**జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి**


మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 03 ప్రభాతవార్త :** మిషన్ భగీరథ తాగునీరు అన్ని గ్రామాలలో సక్రమంగా సరఫరా చేయాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా పరిషత్ 2వ స్థాయి సంఘ సమావేశం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి అధ్యక్షతన తన చాంబర్‌లో జరిగింది. సివిల్ సప్లై అధికారి వరిధాన్యం కొనుగోళ్లపై వివరించారు. లక్ష 25 వేల టన్నుల వరి ధాన్యం 23 వేల 6 వందలమంది రైతులతో సేకరించడం జరిగిందన్నారు. ఉపాధిహామీ కూలీలకు జులై వరకు పేమెంట్ జరిగిందని, కొందరికి పాత అకౌంట్ ఉన్నందున ఐఎఫ్‌సి కోడ్ ఆధార్ అకౌంట్‌కు అనుసంధానం లేని కారణంగా డబ్బులు అందలేదని వారు పోస్టల్ పేమెంట్ సిస్టం ఊరిలో వచ్చి ఓపెన్ చేస్తారని గ్రామ సెక్రెటరీకి ఫ్రెష్ అకౌంట్స్ తెరిపించాలని తెలపడం జరిగిందని డిఆర్‌డిఓ యాదయ్య తెలిపారు. హరితహారంలో నాటే మొక్కలకు ముందే స్థలం గుర్తించాలని, పెట్టిన ప్రతి మొక్క బతకాలని, మేకల మేయని మొక్కలు పెట్టాలన్నారు. గ్రీనరీ పెరగడం వల్ల వర్షాలు పడుతున్నాయని అన్నారు. పౌరసరఫరాలపై కూడా సమీక్ష జరిగింది. సమావేశంలో జడ్పీటిసి విజయభాస్కర్‌రెడ్డి, మిషన్ భగీరథ ఈఈ పుల్లారెడ్డి, డిఆర్‌డిఓ యాదయ్య, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ జగదీష్, పంచాయతీ రాజ్ ఈఈ నరేందర్‌రెడ్డి, డివైఎస్ఓ శ్రీనివాసులు పాల్గొన్నారు.

# మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి..

- సెర ట్రస్టు ఆధ్వర్యంలో ఉచితంగా విత్తనాల పంపిణీ
- 10 ఎకరాలలో బృహత్ ప్రకృతి వనాన్ని ఏర్పాటు చేయడం శుభ సూచకం
- నారాయణపేట జిల్లా కలెక్టర్ హరిచందన


విత్తనాల పంపిణీ చేస్తున్న కలెక్టర్


సమావేశానికి హాజరైన మహిళా రైతులు

**నారాయణపేట,ఆగస్టు 3 ప్రభాతవార్త :** బుధవారం నారాయణపేట మండలం కొల్లంపల్లి గ్రామంలో రైతులకు సెర ట్రస్టు ఆధ్వర్యంలో ఉచితంగా విత్తనాల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడుతూ మహిళా రైతులు ముందుకు వచ్చి పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ డి. హరిచందన పిలుపునిచ్చారు. మహిళా సంఘాలకు కేటాయించిన అంతరాష్ట్ర రహదారి పక్కన కేటాయించిన 10 ఎకరాలలో బృహత్ ఆశవది వనాన్ని పరిశీలించారు. పరిశీలన కంటే ముందు కొల్లంపల్లి గ్రామంలో రైతు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 10 ఎకరాలలో బృహత్ ప్రకృతి వనాన్ని ఏర్పాటు చేయడం శుభ సూచనీయమన్నారు. మహిళలు ముందుకు వచ్చి చేయడం వారు కూడా ఆర్థికంగా ఎదుగుతారన్నారు. రైతులు కూడా ప్రత్యామ్నయ పంటలపై దృష్టి సారించాలని అందరు ఒకే రకమైన పంటను పండించడం వలన నష్టపోయే అవకాశం లేకపోలేదన్నారు. దేశంలోనే కాకుండా ఇతర దేశాలలో ఆయుర్వేద మొక్కలకు చాలా డిమాండ్ ఉందని మనదగ్గర చాలా రకాల భూములు ఉన్నాయని వాటిని సరైన పద్దతిలో శాస్త్రవేత్తలు సూచించినట్లుగా పంటలను వేయడం వలన చాలా లాభాలు చేకూరుతాయన్నారు. ఉద్యానశాఖలో మంచి దిగుబడి ఇచ్చే మొక్కలు ఉన్నాయని పండ్లతోట, ఆయుర్వేద మొక్కలు పండించుకోవచ్చన్నారు. మీరు పండించే పంటకు మిల్లర్లు అవసరం లేకుండా ప్రాసెసింగ్ యూనిట్‌లను కూడా స్థాపించడం జరిగిందని ప్రాసెసింగ్ అనంతరం వాటిని అరణ్య ద్వారా అమ్మకాలు చేయడం జరుగుతుందన్నారు. 31 ఎకరాలలో 31 మంది రైతులకు సెర ట్రస్టు ఆధ్వర్యంలో ఉచితంగా విత్తనాలను అందించడం అభినందనీయమన్నారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని లాభపడాలన్నారు. అనంతరం మహిళలకు విత్తనాలను పంపిణీ చేశారు. పంపిణీ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్, సెర ట్రస్టు సభ్యులు సిందియా, డిపిఎం రాము, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు తాజొద్దిన్, గ్రామ సర్పంచ్ సాయిరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

**జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రదర్శనలతో జిల్లా పేరు నిలబెట్టాలి**

జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో 30 మంది క్రీడాకారులకు క్రీడా దస్తులు, మేజోళ్ల (షూ)లను జిల్లా కలెక్టర్ డి. హరిచందన చేతుల మీదుగా అందించారు. బుధవారం మధ్యాహ్నం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని క్రీడాకారులకు 30 మందికి జిల్లా కలెక్టర్ ట్రాక్‌సూట్, షూజ్‌లను అందించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని క్రీడారంగ అభివృద్ధికి ఎల్లవేళలా తోడ్పడతానని, క్రీడాకారుల మీద ఉంచిన నమ్మకం వమ్ము చేయకుండా జాతీయ స్థాయిలో ఎదిగి జిల్లా పేరును నిలబెట్టాలన్నారు. క్రీడాకారులు అన్ని క్రీడలలో నైపుణ్యాన్ని ప్రదర్శించాలని సూచించారు. రాబోయే కామన్వెల్త్ గేమ్స్ నాటికి జిల్లా ప్రాతినిధ్యం ఉండేలా అథ్లెటిక్స్ క్రీడాకారులు కృషి చేయాలని, జిల్లాలో క్రీడారంగం అభివృద్ధికి ప్రభుత్వం తప్పక సహాయం అందిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యాశాఖ ఏఎంఓ విద్యాసాగర్, ఎస్ఓలు శ్రీనివాస , పద్మా నళిని, సాయినాథ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## మాగనూరు మండలంలో బరితెగిస్తున్న ఇసుక మాఫియా..!

- మామూళ్ల మత్తులో పోలీస్, రెవెన్యూ అధికారులు
- కన్నెత్తి చూడని మైనింగ్ శాఖ
- ఉక్కుపాదం మోపేవరకు ఉద్యమిస్తాం
- సామాజిక కార్యకర్త దిడ్డి ప్రవీణ్‌కుమార్



**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు03 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా మాగనూరు మండలంలో గత కొంతకాలంగా ఇసుక మాఫియా బరితెగించి ఇష్టారాజ్యంగా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతుందని సామాజిక కార్యకర్త దిడ్డి ప్రవీణకుమార్ ఆరోపించారు. మండలంలోని వర్కూర్, నేరెడుగాం గ్రామ శివారులో గల పెద్దవాగు నుండి ఇసుకను అక్రమంగా తరలిస్తుంటే పట్టించుకునే నాదుడే లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం నేనే సైతం స్వచ్ఛం సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కోట్లాది రూపాయలు విలువ చేసిన ఖనిజ సంపద ఇసుకను అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా వందలాది లారీలలో డంప్ చేసిన పోలీస్, రెవెన్యూ, మైనింగ్ ఇతర శాఖల అధికారులు కనీసం కన్నెత్తి చూడడం లేదని ఆయన ఆరోపించారు. మామూళ్ల మత్తులో కొంతమంది అధికారులు ఈ వ్యవహారాన్ని పట్టించుకోవడం లేదని ఫలితంగా కోట్లాది రూపాయల ప్రజాధనం లూటీ అవుతుందన్నారు. గ్రామ శివారులో గుట్టలను తలపించేలా ఇసుకను అక్రమంగా దంపు చేసిన ఇసుకను సీజ్ చేయకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. గతనెల 28న ఇదే మాగనూరు మండలం వర్కూర్ నుండి అక్రమంగా కర్ణాటకకు కెఎ 33 ఎ 4344 భారత్ బెంజ్ నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని ఫిర్యాదు చేస్తే అలాంటిదేమి లేదు అనుమతులు ఉన్నాయని మాగనూరు ఎస్సై నరేందర్ బుకాయించారని ఆయన ఆరోపించారు.ఆ వాహనానికి అనుమతులు ఉన్నాయని చెప్పిన ఎస్సై ఆ తర్వాత కేసు ఎలా నమోదు చేశారని ప్రశ్నించారు. తప్పుడు సమాచారం ఇచ్చిన ఎస్సైపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇసుకను అక్రమంగా దంపు చేసి అదే ప్రాంతం నుండి అక్రమంగా రాష్ట్ర సరిహద్దులు దాటి కర్ణాటకకు తరలించేందుకు ప్రయత్నిస్తున్నా అధికారులు మొద్దునిద్రలో ఉండడం శోచనీయమన్నారు. ఇసుక మాఫియాకు బహిరంగ మద్దతు ఇస్తున్న అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇసుక మాఫియాపై ఉక్కుపాదం మోపే వరకు ఉద్యమిస్తామని ప్రవీణ్‌కుమార్ స్పష్టం చేశారు. ఇసుక అక్రమ రవాణా వ్యవహారంపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కట్టడి చేయకపోతే మరోసారి రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించి ఉద్యమం కొనసాగిస్తానని ఆయన హెచ్చరించారు. విలేఖరుల సమావేశంలో బాలరాజు, విష్ణు, సమీర్, నవీన్, సలాం పాషా తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమ పథకాల అమలు కాంగ్రెస్‌తోనే సాధ్యం


మాట్లాడుతున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ

**లింగాల,ఆగస్టు 3 ప్రభాతవార్త :** రైతు సంక్షేమ పథకాల అమలు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ అన్నారు. వరంగల్ రైతు డిక్లరేషన్‌పై అవగాహన కల్పించడానికి కాంగ్రెస్ పార్టీ చేపట్టిన రైతు రచ్చబండ కార్యక్రమం మూడవరోజు బుధవారం కొత్తకుంటపల్లి, అవుసలికుంట, కొత్తచెరువు తండా గ్రామాలలో సాగింది. ఆయా గ్రామాలలో కాంగ్రెస్ శ్రేణులతో ఆయన ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ జాతీయ నాయకులు రాహుల్ గాంధి వరంగల్లో ప్రకటించిన రైతు డిక్లరేషన్‌లో పొందుపరిచిన సంక్షేమ పథకాల గూర్చి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతేరాజు లక్ష్య సాధన కోసం పని చేస్తున్న కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో టీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ రాహుల్‌గాంధి ప్రకటించిన రైతు డిక్లరేషన్ పట్ల ఆకర్షితులై గ్రామాలలో వివిధ పార్టీలకు చెందిన వారు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయన్నారు. కాంగ్రెస్ విధివిధానాలు, రైతు డిక్లరేషన్‌లోని అంశాలను గూర్చి విపులంగా వివరించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి లింగమ్మ, వైస్‌ఎంపిపి నారాయణగౌడ్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు నాగేశ్వర్‌రావు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు డా. శ్రీనివాస్ రాథోడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణ్, మహిళా విభాగ అధ్యక్షురాలు ఇందిరమ్మ, పూజారి వెంకటయ్య, జ్ఞానేశ్వర్‌రెడ్డి, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన కోమటిరెడ్డి రాజగోపాల్ దిష్టిబొమ్మ దగ్ధం...**

మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు డా. శ్రీనివాస్ రాథోడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పూజారి వెంకటయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ దిష్టిబొమ్మను లింగాలలోని ప్రధాన కూడలిలో దగ్ధం చేశారు. కాంగ్రెస్ పార్టీ టికెట్‌పై గెలిచి స్వార్థంతో ఆర్థికపరమైన లాభాల కోసం తల్లిపాలు తాగి రొమ్ము గుద్దిన చందంగా కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేసి పార్టీకి రాజీనామా చేసిన అతనికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని ఎంపిపి లింగమ్మ అన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి నారాయణగౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు కొత్త నాగేశ్వర్‌రావు, మండల టౌన్ ప్రెసిడెంట్ పూజారి వెంకటయ్య, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణ్ నాయక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు డా. శ్రీనివాస్ రాథోడ్, మండల మహిళ అధ్యక్షురాలు ఇందిరమ్మ, కో ఆప్షన్ మెంబర్ షఫీ, ఎస్టీసెల్ చైర్మన్ శ్రీశైలం, మాజీ సర్పంచ్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 31 నాటికి వానాకాలం, యాసంగి పంటల సీఎంఆర్‌ను పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు**

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 03 ప్రభాతవార్త :** రైస్ మిల్లర్లు సిఎంఆర్ ఇవ్వడంలో భాగంగా వానాకాలం, యాసంగి పంటలకు సంబంధించిన సిఎంఆర్ రైస్‌ను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు ఆదేశించారు. బుధవారం ఆయన తన క్యాంపు కార్యాలయంలో రైస్ మిల్లర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులతో సీఎంఆర్‌పై సమీక్షించారు. ఈరోజు వరకు సిఎంఆర్‌లో భాగంగా 2020-21 యాసంగికి సంబంధించి లక్ష 59 వేల 642.244 మెట్రిక్ టన్నుల లక్ష్యానికి గాను బుధవారం వరకు లక్ష 38 వేల 200.550 మెట్రిక్ టన్నులు తీసుకుని 86.57 శాతం లక్ష్యాన్ని సాధించినట్లు తెలిపారు. అలాగే 2021-22 వానాకాలం సిఎంఆర్‌కి సంబంధించి లక్షా 6 వేల 314.688 మెట్రిక్ టన్నులకు గాను ఇప్పటివరకు 57652.626 మెట్రిక్ టన్నులతో 54.23 శాతం లక్ష్యం సాధించినట్లు తెలిపారు. సీఎంఆర్‌ను మరింత వేగవంతం చేయాలని నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయా మిల్లుల నుండి ప్రతిరోజు ఎన్ని ఎసికెలు ఇస్తున్నారో అదేవిదంగా ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మహబూబ్‌నగర్ పట్టణంలోని నవాబ్‌పేట రహదారిలో బోయపల్లి వద్ద ఉన్న రామలింగేశ్వర పారాబాయిల్డ్ రైస్ మిల్లును తనిఖీ చేశారు. రైస్ మిల్లులో ఇప్పటివరకు ఎన్ని ఎసికెలు ఇచ్చారు? సిఎంఆర్ ఇవ్వడంలో ఏమైనా సమస్యలు ఉన్నాయి అని అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో పరసరఫరాల జిల్లా మేనేజర్ జగదీష్, జిల్లా పౌర సరఫరాల అధికారి వనజాత, జిల్లా రైస్ మిల్లర్ల కార్యదర్శి గుబ్బ విజయకుమార్, కోశాధికారి వెంకటనారాయణ, రైస్ మిల్లర్ డికె సాయిబాబా ఉన్నారు.

## విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతగా ఉండాలి

**- జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి**


అధికారులతో సమీక్షలో మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 03 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల ద్వారా విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకం పూర్తి నాణ్యతతో ఉండాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం తన చాంబర్‌లో నిర్వహించిన జిల్లా పరిషత్ నాలుగో స్థాయి సంఘ సమావేశానికి ఆమె అధ్యక్షత వహించారు. విద్య, వైద్యంపై సమీక్ష జరిగిన ఈ సమావేశంలో జడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం పూర్తి నాణ్యతగా ఉండాలని, ఎక్కడ అపరిశుభ్రంగా ఉండకూడదని, మధ్యాహ్నం భోజనం కారణంగా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకూడదని, అందువల్ల అధికారులు మధ్యాహ్న భోజన పథకంపై ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. అలాగే మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన వంట ఏజెన్సీలకు సాధ్యమైనంత వరకు ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం వైద్యారోగ్య శాఖపై జరిగిన చర్చ సందర్భంగా మాట్లాడుతూ దోమల నివారణపై ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని ఇందుకుగాను గ్రామాలలోని మహిళా సంఘాలతో కూడా చర్చించే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్యారోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా డెంగ్యూ, మలేరియాతో పాటు ఇతర సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలు దోమల బారిన పడకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పట్టణంలోని డైట్ కళాశాల, అదేవిధంగా బీఈడీ కళాశాలలో టాయిలెట్ల సౌకర్యం లేదని సంబంధిత కళాశాలల ప్రిన్సిపల్స్ సమావేశం దృష్టికి తీసుకురాగా తక్షణమే వాటి మంజూరి కోసం రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, జిల్లా కలెక్టర్, విద్యాశాఖ, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. సమావేశానికి జిల్లా పరిషత్ నాలుగవ స్థాయి సంఘం సభ్యులు రాజాపూర్ జడ్పీటిసి మోహన్ నాయక్, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు అన్వర్ హుసేన్, జిల్లా విద్యాశాఖ అధికారి రవిందర్, వైద్యారోగ్యశాఖ నుండి డెమో తిరుపతిరావు, డిప్యూటి సీఈఓ మొగులప్ప, డిప్యూటి ఇంజనీర్ రాములు హాజరయ్యారు.

## మన ఊరు మనబడిని పరిశీలించిన కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా..



**పెబ్బేరు,ఆగస్టు 03 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అయ్యవారిపల్లి గ్రామంలో బుధవారం జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా మన ఊరు మన బడి పనులను పరిశీలించారు. పనుల గురించి హైదరాబాద్ పీఎస్ స్కూల్ అంగన్వాడీ స్కూల్ పిల్లలతో మాట్లాడారు . అనంతరం బృహత్ పార్కు, పల్లెప్రకృతి వనం, క్రీడా ప్రాంగణాన్ని పర్యవేక్షించారు . కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అక్కల స్వాతి ప్రభాకర్ గౌడ్, డీఆర్‌డీఓ నరసింహులు, ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, ఎం ఈపీఓ జయరాములు, పీఆర్ఏ రమేష్ నాయుడు, మన ఊరు మన బడి ఏఈ అజాం,ఉపసర్పంచ్ మద్దిలేటి,పంచాయితీసెక్రటరీ రుణుక, పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు .

## నేటి నుండి జిల్లాలో 30 యాక్ట్ అమలు



**గద్వాల క్రైం, ఆగస్టు 3, ప్రభాతవార్త:**నెలాఖరు వరకు జిల్లా వ్యాప్తంగా సెక్షన్ 30 యాక్ట్ ను అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ రంజన్ రతన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఎలాంటి ధర్నాలు, నిరసనలు, సమావేశాలు నిర్వహించరాదన్నారు. ఏదైనా సమావేశాలు చేయాలన్నా, ముందుగా డీఎస్పీ అనుమతి పొందాలని తెలిపారు.

## జీలగ పంటపై క్షేత్రస్థాయి ప్రదర్శన..



**శ్రీరంగాపురం,ఆగష్టు 03 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కంబళాపూర్ గ్రామంలో బుధవారం జీలగ పంట క్షేత్ర ప్రదర్శన చేయడం జరిగింది . వ్యవసాయవిస్తరణ అధికారి వి.యుగంధర్ మాట్లాడుతూ రైతులకు క్షేత్రస్థాయిలో ఈ పచ్చిరొట్టె పైర్ల వాడకం వల్ల ఉపయోగాలు తెలియజేయడం జరిగింది . పాలచౌడు, నల్లచౌడు నివారిస్తాయని ఈ జాతి పైర్లకు వేర్లు లోతుగా ఉండి భూమికి అడుగున తయారయ్యే గట్టికూరను చీలుస్తాయి అలాగే పచ్చిరొట్టె పైర్లు భూమిలో కుల్లేటప్పుడు రసాయనిక ప్రక్రియలు జరిగి భూమిలోని పోషక పదార్థాలు మొక్కలకు అందుబాటులోకి వస్తాయి భూమిని గుల్లపరచడం వల్ల నీరు, గాలి సులభంగా వేర్లకు అందుతాయి అని అన్నారు . వీటిలో సేంద్రియ పదార్థం ఉంటుంది . కావున సూక్ష్మజీవులు విస్తారంగ వృద్ధి చెంది భూసారం పెంపొందించే ప్రక్రియలు త్వరితంగా జరుగుతాయనీ, రసాయనిక ఎరువుల ఖర్చు వినియోగతలు తగ్గుతాయి, నాణ్యమైన పంట దిగుమతులు వస్తాయని సూచించారు . పర్యావరణ కాలుష్యం తగ్గుతుందని తెలియజేశారు . కార్యక్రమంలో బీసీ రెడ్డి, దేవేంద్రమ్మ, పాల్గొన్నారు .

## కరెంట్ కోతల నిరసన..రైతులు, కాంగ్రెస్ పార్టీ ధర్నా..



**రేవల్లి,ఆగష్టు 03 ప్రభాతవార్త:** నేడు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కరెంట్ కోతలలో భాగంగా వనపర్తి జిల్లా రేవల్లి మండల కేంద్రంలోని కరెంట్ సబ్ స్టేషన్ ముందు వివిధ గ్రామాల రైతులు, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు . ఈ కార్యక్రమానికి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి భాస్కర్ నాయుడు మాట్లాడుతూ స్వయంగా అసెంబ్లీలో 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తానని చిలుకపలుకులు పలికింది ముఖ్యమంత్రి కేసీఆర్ కాదా?మరి ఇవాళ ఎటువెళ్లాడని ఆయన మండిపడ్డారు . గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గిరిజన ప్రజలందరికి 9గంటల ఉచిత కరెంట్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని అన్నారు . కాని ఇవాళ ఈదరిద్రపు ముఖ్యమంత్రి కేవలం మాటలకు పరిమితమయ్యాడు అని ఎద్దేవ చేశారు . పేద రైతుల ముక్కుపిండి కరెంట్ బిల్లులు వసూలు చేస్తున్నారు అని అన్నారు . రాష్ట్రం మొత్తం వరదల్లో మునిగి హతలాకుతలం అవుతుంటే ఆయన మాత్రం ఢిల్లీలో చిల్లర రాజకీయాలు చేస్తున్నారు కొంచమైన సిగ్గుండాలని మండిపడ్డారు . ఇకనైనా స్పందించక పోతే భారీఎత్తున దీక్షలు చేపడుతామని హెచ్చరించారు . కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీను, మండల అధ్యక్షుడు కేశవులు, ఎంపీటీసీ అం,నమ్మ రాములు, రేవల్లి గ్రామ అధ్యక్షుడు సుధాకర్, మండల నాయకులు మధు, కృష్ణ, శివ కాశజ, సురేష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు, రైతులు పెద్దఎత్తున పాల్గొన్నారు .

## మండల స్థాయిలో యూత్ కాంగ్రెస్ కమిటీ ఎన్నిక..



**రేవల్లి,ఆగష్టు 03 ప్రభాతవార్త:**బుధవారం రేవల్లి మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కె.బంగారు శ్రీనివాస్ అధ్యక్షతన మండల యూత్ కాంగ్రెస్ ఇన్చార్జ్, జిల్లా ప్రధాన కార్య దర్శి భాస్కర్ నాయుడు ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు . కార్యక్రమంలో రేవల్లి మండల అధ్యక్షుడు వాడల పర్వతాలు, గ్రామ ఎంపీటీసీ అంజనమ్మ రాములు సలహా మేరకు యూత్ కాంగ్రెస్ కమిటీ నిర్వహించారు . రేవల్లి మండల ఉపాధ్యక్షుడిగా సురేష్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శిగా మధు యాదవ్, మండల అధికార ప్రతినిధిగా కృష్ణ, మండల కార్యదర్శులుగా సుధాకర్, ఎండి మాసూంబాబా, ఎండి సద్దాం, ఉమ్మడి కార్యదర్శులలు గా శివ కృష్ణ, ఎండి మైబూజ్, ఎండి ఖాజా, రేవల్లి గ్రామ అధ్యక్షుడిగా సుధాకర్ యాదవ్, ఉపాధ్యక్షుడిగా ఎండి ఖాజా, ప్రధాన కార్యదర్శులుగా శివకాశి, కార్యదర్శులుగా ఎండి మహబూబ్, వి.కురుమయ్య, ఉమ్మడి కార్యదర్శులుగా కె.బాలస్వామి, సాకలిశ్రీను లను ఎన్నుకున్నారు .

## పీర్ల మసీదుకు ఆర్థిక సహాయం



**రాజాపూర్,ఆగస్టు 3 ప్రభాతవార్త :** ఎంజెఆర్ సభ్యుల ఆధ్వర్యంలో రాజాపూర్ మండలంలోని ఖానాపూర్ గ్రామంలో పీర్ల మసీదుకు రూ. 50 వేల ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఖానాపూర్ గ్రామ యువకులు, యువనేత, టిటిడి మెంబర్ మన్య జీవన రెడ్డిని కలిసి ఆర్థిక సహాయం కోరడం జరిగింది. జీవన్‌రెడ్డి వెంటనే స్పందించి రూ. 50 వేల ఆర్థిక సహాయం చేశారు. కార్యక్రమంలో ఎంజెఆర్ రాజాపూర్ మండల సభ్యులు మిల్క్ నర్సింహ, శ్యాంసుందర్‌రెడ్డి, కుమ్మరి గోపాల్, బుగ్గయ్య, సత్యనారాయణ, పాయజ్‌బైగ్, మున్నూరు ప్రశాంత్, టి. నవీన్, మున్నూరు రమేష్, (మాజీ ఆర్మీ) కటిక యాదిలాల్, అక్బర్, చాకలి వెంకటయ్య, తిర్మలాపూర్ గ్రామ ఎంజెఆర్ సభ్యులు గోపి, నవీన్, ఖానాపూర్ గ్రామపెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## ఆయుష్ ఆరోగ్య కరదీపిక పుస్తక ఆవిష్కరణ



**నారాయణపేట,ఆగస్టు 3 ప్రభాతవార్త :** ఆయుష్ ఆరోగ్య కరదీపిక పుస్తక ఆవిష్కరణను బుధవారం మధ్యాహ్నం ఆయుష్ వైద్యులు జిల్లా కలెక్టర్ డి. హరిచందనను కలిసి ఆయుష్ ఆరోగ్య కరదీపిక పుస్తకావిష్కరణ చేశారు. వైద్యంలో పురాతన కాలం నుండి ఆయుర్వేదానికి చాలా ప్రాముఖ్యత ఉందని ప్రజలలో ఆయుర్వేద వైద్యాన్ని తీసుకెల్లాలని వైద్యులకు జిల్లా కలెక్టర్ సూచించారు. పుస్తకావిష్కరణలో డా. రఘుకుమార్, డా. కె. తిరుపతి, డా.బి. నాగజ్యోతి, డా.బి. శ్రీలత, ఫార్మాసిస్టులు ఎం. శేషు, ఎస్. సాయిబాబా, నీతి, ఎ. నర్మద, గ్రామాలి, టి. దివ్య, పి. సంతవమని తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలు



**మక్తల్, ఆగస్టు 3 ప్రభాతవార్త :** మక్తల్ మండలంలోని మంతన్‌గోడ్ గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ కె. వనజ ఆంజనేయులుగౌడ్ హాజరయ్యారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీమతి మహాదేవమ్మ, ఉపసర్పంచ్ కె. కృష్ణయ్యగౌడ్, ఎఎన్ఎం, అంగన్‌వాడి టీచర్‌లు, ఆశ కార్యకర్తలు, గర్భవతులు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ బిడ్డ పుట్టగానే ముర్రుపాలు పట్టాలని కనీసం 6 నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలని, 6 నెలల తర్వాత తల్లి పాలతో పాటు అనుబంధ పోషకాహారం ఇవ్వాలని, తల్లిపాలలో వ్యాధి నిరోధక శక్తి ఉంటుందని తెలిపారు.

## రాజాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన బీఎస్పీ నాయకులు

**- సమస్యలకు నిలయంగా మారిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం**

**- బీఎస్పీ మండల అధ్యక్షులు కాకర్జాల యాదగిరి**



**రాజాపూర్,ఆగస్టు 3 ప్రభాతవార్త :** ఇక్కడ అవసరం మేరకు సిబ్బంది లేరు, వైద్యాధికారి డా. మధుసూదన్‌రావు సమయానికి రాలేకపోతున్నారు. అలాగే ఇక్కడ రోగులకు కనీసం త్రాగటానికి మంచినీళ్లు కూడా లేవు. ఇంజక్షన్, సెలైన్ బాటిల్స్, చెత్తా చెదారం అంతా దవాఖానలో కంపౌండ్ గోడలోనే వేస్తున్నారు. విషసర్పాలు వచ్చిన కనబడకుండా గడ్డి పెరిగింది. వివిధ గ్రామాల ప్రజలు రోగాల బారినపడి దవాఖానాకు వస్తే, ఇక్కడే రోగాలు వచ్చేలా కనిపిస్తున్నాయి. ఎందుకు ఆసుపత్రిని శుభ్రంగా ఉంచుకోలేకపోతున్నారని బహుజన సమాజ్ పార్టీ ప్రశ్నించింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఎక్కువగా బహుజనుల బిడ్డలే ఇక్కడికి రావడం జరుగుతుంది. దవాఖాననే దేవాలయంలో భావించే ప్రజలకు శాపంగా మారిందని అన్నారు. కార్యక్రమంలో రంజిత్, గువ్వల రవి, రమేష్, వెంకటయ్య, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాసవిమాత షోడష ఉపచార పూజ..

### -కొనసాగుతున్న వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు

**దేవరకద్ర రూరల్,ఆగస్టు 03 ప్రభాతవార్త:** దేవరకద్రలో బుధవారం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి షోడష ఉపచార పూజ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. అమ్మవారి వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల బాగంగా ఈ పవిత్ర పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఏడాది అమ్మవారి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ నెల 4 వరకు ఈ అమ్మవారి ఉత్సవాలు జరుగనున్నాయి. ఈ సందర్భంగా ఉత్సవాలలోని రెండవరోజు అమ్మవారి సన్నిదిలో షోడష ఉపచార పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే లలితహోమం, పూర్ణాహుతి,నిత్యఅర్చన తదితర పూజా కార్యక్రమాలను కూడ నిర్వహించారు. సాంద్రాయ రీతిలో హోమం నిర్వహించారు. అర్చకుడు హరిశంకరశర్మ అధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని రకరకాల పూలతో పాటు వివిధ బంగారు ఆభరణాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ కల్వ కన్నయ్యశెట్టి,జిల్లా యువజన సంఘం కార్యదర్శి దోమ హరికాంత్‌లతో పాటు స్థానిక ఆర్యవైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

**నేడు కళాశాల పూజ**

దేవరకద్రలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం అమ్మవారి సన్నిధిలో కళాశాల పూజ కార్యక్రమాన్ని నిర్వ హించనున్నారు.అలాగే అమ్మవారి ప్రధాన మూర్తికి అష్టోత్తర శతఘంటాభిషేకం,అమ్మవాకిరి అలంకరణ,కుంకుమార్చన,మహామంగళహారతి,తీర్థ ప్రసాద పంపిణి,అల్పాహారం,అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహించనున్నారు.



వాసవిమాత ఆలయంలో హోమం నిర్వహిస్తున్న భక్తులు





వాసవిమాత అమ్మవారికి పూజలు చేస్తున్న అర్చకుడు హరిశంకరశర్మ

# కేవీపీఎస్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేద్దాం..



కవీపీఎస్ మహాధర్నా పోస్టర్ విడుదల చేస్తున్న దృశ్యం

**వనపర్తి టౌన్,ఆగస్టు 03 ప్రభాతవార్త:** కేవీపీఎస్ రాష్ట్ర 3వ మహాసభలు ఈనెల 7, 8, 9 మూడు రోజుల పాటు సంగారెడ్డి జిల్లాలో జరుగబోతున్నాయి రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను విడుదల చేస్తూ మహాసభలను జయప్రదం చేయాలని కేవీపీఎస్ నాయకులు పిలుపునిచ్చారు . ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గంధం భగత్ మాట్లాడుతూ ఈ మహాసభలకు ముఖ్యఅతిథజగా డీఎస్ఎంఎం జాతీయ అధ్యక్షుడు కేరళ దేవాదాయశాఖ మంత్రి రాధాకృష్ణన్, డీఎస్ఎంఎం జాతీయ కార్యదర్శి బీవీ రాఘవులు, ప్రముఖ అంబేద్కర్ వాది హెచ్‌బి రాజు, ఆహ్వాన సంఘం చైర్మెన్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు, కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సాన్‌వెస్లీ స్కైలాబ్ బాబు పాల్గొంటారని ఆయన తెలిపారు . మహాసభల్లో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా పోకటాల రూపకల్పన రాజ్యాంగ రక్షణ ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కుల, మత ప్రాతిపదికన అణగారిన వర్గాల పైన జరుగుతున్న దాడులను వ్యతిరేకిస్తూ విశాల దళితుల ఐక్య పోరాటాలను సరిపేందుకు మహాసభల్లో చర్చిస్తామన్నారు . తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం దళితులకు ఇచ్చిన హామీలు, 3ఎకరాల భూమి, డబుల్ బెడ్ ఇండ్లు, దళిత బంధు, ఎస్సీ కార్పొరేషన్ రుణాల సబ్సిడీ, మూడ వందల యూనిట్ల ఉచిత కరెంట్, పేదలకు ఇచ్చిన అసైన్డ్ భూముల సాధనకై ఎస్టీ,ఎస్సీ నిధులను సక్రమంగా అమలు జరపాలని పోరాడుతామన్నారు . నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేసి ఖాళీలను వెంటనే నింపాలని దళితల ఆర్థిక,సామాజిక,రాజకీయ సమానత్వం కోసం చర్చించి రాబోయే కాలంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు సాయిలీల, జిల్లా ఉపాధ్యక్షుడు గంధం గట్టన్న, కేవీపీఎస్ జిల్లా నాయకులు మల్లేష్, బీసన్న,చింతకుంటస్వామి,నాగయ్య, శేషయ్య, పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు .

# ముమ్మరంగా కొనసాగుతున్న మొహర్రం వేడుకలు



పీర్ల పండుగకు ముస్తాబైన కౌకుంట్ల పీర్లమజీదు

**దేవరకద్ర రూరల్,అగస్టు 03 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలంలో మొహర్రం వేడుకలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ప్రతిఏడాది మండలంలో మొహర్రం వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ మొహర్రం వేడుకలకు మండలంలోని ఆయా గ్రామాలలో అన్ని ఏర్పాట్లు చేశారు. గతనెల 31 నుండి మొహర్రం వేడుకలు ప్రార ంభమ య్యాయి. మండలంలోని కౌకుంట్ల,గోపన్‌పల్లి,పెద్దరాజమూర్, చౌదర్‌పల్లి,జీన్గరాల,గద్దెగూడెం,డోకూర్ గ్రామాలలో మొహర్రం వేడుకలను సాంప్రదాయరీతిలో నిర్వహించారు. దాదాపు వారం రోజుల పాటు ఆయా గ్రామాలలో మొహర్రం వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. ప్రతి రోజు అల్లై,బల్లై అడటంతో పాటు పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలను పీర్ల చావిడీల వద్ద నిర్వహిస్తారు. వేడుకల సందర్భంగా ఆయా గ్రామాలలోని పీర్ల మజీదులను రకరకాల విధ్యుత్‌బల్బులతో సర్వాంగ సుందరంగా ముస్తాబుచేశారు. పీర్లను వివిధ రకాల వెండీ ఆభరణాలతో ముస్తాబు చేశారు. ఈ సందర్భంగా మొక్కుబడి గల భక్తులు పీర్లకు దట్టీలు కప్పి ఫాతెహాలు నిర్వహిస్తున్నారు. దీంతో ప్రతి రోజి పీర్ల మసీదుల వద్ద సందడి కనిపిస్తుంది.

## బిజెపి ఎస్టీమోర్చా మండల కమిటి ఎన్నిక

### -ఎస్టీమోర్చా మండల అధ్యక్షులుగా జటావత్ మహేష్‌నాయక్



మండల అధ్యక్షున్ని సన్మానిస్తున్న బిజెపి నాయకులు

**రాజాపూర్,ఆగస్టు 3 ప్రభాతవార్త :** మండల భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బుధవారం ఎస్టీ మోర్చా మండల కమిటి ఎన్నుకోవడం జరిగింది. అలాగే యారోన్‌పల్లి తండా నుంచి భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగింది. రాజాపూర్ మండల ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులుగా జటావత్ మహేష్‌నాయక్, ప్రధాన కార్యదర్శిగా జటావత్ కుమార్, ఉపాధ్యక్షులుగా సభావత్ రవి, జటావత్ చంద్రనాయక్, సభావత్ సుమన్, కార్యదర్శులుగా పాత్లావత్, నరేష్, సభావత్ వెంకటేష్, పవన్, కోశాధికారిగా జటావత్ తిరుపతిలను ఎన్నుకోవడం జరిగింది. అలాగే భారతీయ జనతా పార్టీలో చేరిన వారు జటావత్ గణేష్, ఎన్. శివుడు, పి. వెంకటేష్, పి. మోహన్, కె. శ్రీనివాస్‌లు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కిసాన్‌మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు వనపర్తి నర్సింహులు, రాజాపూర్ మండల అధ్యక్షుడు కావలి రామకృష్ణ, జిల్లా నాయకులు పల్లె శేఖర్, జిల్లా ఓబిసి మోర్చా కార్యదర్శి పల్లెమధు, మండల నాయకులు పాండు నాయక్, రాచమల్ల యాదగిరి, బాలు, మోహన్ నాయక్, బాలగౌడ్, అరుణ్, పవన్, శంకర్, జాపూర్ మండల భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు సహకరించాలి



విద్యార్థులకు నోట్‌బుక్కులు పంపిణీ చేస్తున్న దృశ్యం

**లింగాల,ఆగస్టు 3 ప్రభాతవార్త :** బడుగు, బలహీన వర్గాలకు చెందిన పిల్లలు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలను కల్పించి అభివృద్ధి పరచుటకు దాతలు సహకరించాలని సర్పంచ్ బండి ఎల్లయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని అవుసలికుంట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు గొంది వారి కుటుంబ సభ్యులు విద్యార్థులకు నోట్‌బుక్కులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గొందివారి కుటుంబం నోట్‌బుక్కులు ఇచ్చి విద్యార్థులను ప్రోత్సహించడం ఆదర్శణీయమని అన్నారు. అంగన్‌వాడి విద్యార్థులకు పలకలు ఇచ్చారు. అదేవిధంగా ఇదే గ్రామానికి చెందిన యువకులు సలేశ్వరంగౌడ్, రాజ్‌గౌడ్, స్వామి వివేకానంద, సుభాష్ చంద్రబోస్, ఝాన్సిలక్ష్మిబాయ్, శివాజీ ఫొటోలు ఇచ్చారు. ఈ పాఠశాల నుండి 2014 నుండి ఇప్పటివరకు 75 విద్యార్థులు వివిధ గురుకుల పాఠశాలలకు ఎంపిక కావడానికి స్వచ్ఛందంగా కోచింగ్ ఇచ్చిన సామాజిక కార్యకర్త శ్రావణ్‌కుమార్‌ను సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎం రాములు నాయక్, ఎస్ఎంసి ఛైర్మన్ వెంకయ్య, గొ ందివారి కుటుంబ సభ్యులు జానకిరామ్‌రెడ్డి, మల్లారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నరోత్తంరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, నిర్మల, పిఆర్‌టియు అధ్యక్షులు వెంకట్‌రాజ్, మండల కాంప్లెక్స్ హెచ్ఎం తాహెర్‌పాషా, స్కూల్ టీచర్లు, అంగన్‌వాడి టీచర్లు, విద్యావాలంటీర్లు, గ్రామపెద్దలు, వార్డు మెంబర్లు, యువకులు పాల్గొన్నారు.

# ఆకాల మృతి చెందిన మత్స్యకారుడి కుంటుంబానికి ఆర్థిక సాయం



మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం ఆందజేస్తున్న మత్స్యకార సంఘం నాయకులు

**బిజినేపల్లి, అగస్ట్03 ప్రభాతవార్త:** ఆకాల మృతి చెందిన మత్స్యకార సహకార సంఘం సభ్యుడు రోయ్యల,స్వామి 55 కుటుంబానికి గ్రామ మత్స్యకార సహకార సంఘం ఆధ్వర్యంలో బుదవారం 10000వేల ఆర్థిక సాయం ఆందజేసినట్లు సంఘం ఆద్యక్షుడు మస్కూరి,బంగారయ్య తెలిపారు,మండలంలోని ఖానాపూర్ గ్రామంలో మత్స్యకార సంఘం ఆబివృద్ది కోసం సభ్యుల సంక్షేమం కోసం ఎంతో కృషి చేశారని,ఆయన సేవలను కోనియాడారు.గ్రామ మత్సకార సంఘం సభ్యులం ఆయన కుటుంబానికి ఆండగా ఉంటామని ఆయన మరణం సంఘానికి తీరనిలోటని ఆవేదన వ్యక్తం ఛేశారు,కార్యక్రమంలో సంఘం సభ్యులు జగ్గని కోటయ్య,నట్టల బాలస్వామి,బోనమోని వేంకటయ్య,మస్కూరి వేంకటస్వామి,ఆనుపటి రామకృష్ణ జగ్గని రామకృష్ణ,బాషమోని నారాయణ,చెన్నయ్య,పదుమ శ్రీను,తదితరులు ఉన్నారు.

## గ్రామ పంచాయితీ కాంప్లెక్స్ షాప్ నెంబర్ 1,4 కు వేలం..

**శ్రీరంగాపురం,ఆగష్టు03,ప్రభాతవార్త:**శ్రీరంగాపురం గ్రామ పంచాయితీ షాపింగ్ కాంప్లెక్స్‌లో ఉన్న షాప్ నెంబర్ 1,4ఖాళీగా ఉన్నం దున ఈనెల 5వ తేదీన శుక్రవారం ఉదయం 10గంటలకు వేలం నిర్వహించడం జరుగుతుందని గ్రామ పంచాయితీ సమావేశం ద్వారా తీర్మానం చేయడం జరిగింది . కావున వేలంలో పాల్గొనేవారు వారి పేర్లను శ్రీరంగాపురం గ్రామపంచాయితీ కార్యాలయం నందు నేడు అనగా గురువారం సాయంత్రం 5గంటల వరకు నమోదు చేసుకోగలరని పంచాయితీ కార్యదర్శి సహదేవుడు ఒక ప్రకటనలో తెలిపారు .

## పుట్టిన బిడ్డకు తల్లిపాలే అమృతం వంటివి



**లింగాల,ఆగస్టు 3 ప్రభాతవార్త :** పుట్టిన బిడ్డకు తల్లిపాలు అమృతం వంటివని మగ్దుంపూర్ ఉపసర్పంచ్ సుధాకర్‌గౌడ్ అన్నారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా బుధవారం మగ్దుంపూర్ గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిపాల వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. పుట్టిన గంటలోపు బిడ్డకు ముర్రుపాలు పట్టించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. డబ్బాపాలకన్నా తల్లిపాలు ఎంతో శ్రేష్టకరమని అన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్ బాలీశ్వరమ్మ, ఆశా కార్యకర్త ప్రభావతి, స్కూల్ టీచర్ అస్లాం తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి

**పాలియేటివ్ కేర్ ఆలన మెడికల్ అధికారి డా.శ్రీవాణి**



**నాగర్‌కర్నూల్,ఆగస్టు 3 ప్రభాతవార్త :** జిల్లా లో దీర్ఘకాలిక వ్యాధులతో ఇబ్బందులు పడు తున్న రోగులకు జిల్లా ఆసుపత్రిలోని ఆలన కేంద్రంలో చికిత్స అందించి ఉపశమనం కల్పిస్తామని పాలియేటివ్ కేర్ ఆలన మెడికల్ అధికారి డా. శ్రీవాణి తెలిపారు. ముఖ్యంగా క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా మందులు, డైట్ అందిస్తున్నామని తెలిపారు. చికిత్స కోసం వచ్చిన క్యాన్సర్ రోగులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఇక్కడ వ్యాధికి నివారణ కాకుండా ధైర్యంగా ఉండేలా కౌన్సిలింగ్ నిర్వహిస్తామన్నారు. ఈ అవకాశాన్ని చివరి దశలో క్యాన్సర్ వ్యాధులతో బాధపడుతున్న వయోవృద్దులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలి



**నాగర్‌కర్నూల్,ఆగస్టు3ప్రభాతవార్త:**తాడూరు మండలంలో నిర్వహిస్తున్న ఎఫ్ఎల్ఎన్ శిక్షణా కార్యక్రమంలో జిల్లా సెక్టోరియల్ అధికారి బారపాటి వెంకటయ్య కార్యక్రమాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. వెంకటయ్య మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించడం ఉపాధ్యాయుల ప్రాథమిక కర్తవ్యమని అన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులలో గుణాత్మకమైన విద్యనందించి వారి భవితకు పునాదులు వేయాలని కోరారు. ఏ ఉపాధ్యాయుడు అయితే విద్యార్థులకు నాణ్యమైన విలువలతో కూడిన విద్యనందిస్తారో ఆ ఉపాధ్యాయులను విద్యార్థులు జీవితాంతం గుర్తుంచుకుని వారు కూడా మరికొంతమంది జీవితాలలో వెలుగులు అందిస్తారని చెప్పారు. కార్యక్రమంలో కోర్సు డైరెక్టర్ జగదీశ్వర్‌రెడ్డి, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు జి. శ్రీనివాస్‌రెడ్డి, సిఆర్పి నరెందర్ పాల్గొన్నారు.

## వ్యవసాయ ఆధికారులకు ప్రత్తి సాగుపై శిక్షణ



**బిజినేపల్లి,ఆగస్ట్03 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పాలెం కేవికేలో బుదవారం నాగర్‌కర్నూల్ జిల్లా వ్యవసాయ ఆదికారులకు ఆదిక సాంద్రతలో ప్రత్తి సాగుపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు, ఈ సంధర్భంగా కేవికే కో ఆర్డినేటర్ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాలో ప్రత్తి పంట శాఖీయోత్పత్తి దశలో ఉందని ఈ దశలో ఆన్ని ప్రాంతాలలోని ప్రత్తిలో పేనుబంక మరియు పచ్చదోమ పురుగుల బెడద ఎక్కువగా ఉంటుందని తెలిపారు,వాటి నివారణకు ఎకరానికి 20 పసుపు రంగు జిగురు ఆట్టలను ఆమర్చుకోవాలని ఆన్నారు, ఉధృతిని బట్టి ఒకసారి ఫ్లోనికామైడ్0.3గ్రాములు,లీటర్ నీటికి కలిపి పిచుకారి చేసుకోవాలని సుచీంచారు,ఆదేవిదంగా ప్రస్తుత దశలో ఎకరానికి 20కేజీల యూరియా,15కేజీల పోటాష్‌ను కలుపుకోని వేసుకోవాలని తెలిపారు,ఈ సమయంలో ఆదిక సాంద్రతతో సాగు చేసిన ప్రత్తి పంటకి ఒకసారి మెపిక్వాట్‌క్లోరైడ్,ఆనే మందును 200గ్రాములు ఎకరానికి పిచుకారి చేయ్యడం వలన పంట ఎదుగుదల ఆదుపులో ఉండి మంచి పూత మరియు కాయలు ఏర్పడడానికి ఆవకాశం ఉందన్నారు,కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ ఆదికారి వెంకటేశ్వర్లు,4డివిజన్‌ల ఎడిఎస్‌లు,20మండలలా ఎఒలు,కేవికే శాస్రవేత్తలు తదితరులు ఉన్నారు.

## వీఆర్ఎల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి...

**వెల్దండ, ఆగస్టు 03, ప్రభాతవార్త:**వీఆర్ఎల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు వై.విజయేందర్‌రెడ్డి పేర్కొన్నారు. వెల్దండ మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో వీఆర్ఎలు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం 10వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా మండల బీజేపీ పార్టీ నాయకులు, వీఆర్ఎల సంఘం జిల్లా అధ్యక్షులు విజయ్‌లు వేర్వేరుగా మద్దతుగా పలికి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ వీఆర్ఎలు రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో క్రింది స్థాయి ఉద్యోగులుగా పనిచేస్తున్నారని ఆయన అన్నారు. అత్యంత తక్కువ జీతంతోనే కొన్నేళ్లుగా పనిచేస్తున్నారని తెలిపారు. వీఆర్ఎలు గౌరవంగా బ్రతకాలని, వారికి కూడా పేస్కేల్ ఇస్తామని ప్రభుత్వం గతంలో ప్రకటించిందని గుర్తు చేశారు. ముందు ప్రకటించిన విధంగా వీఆర్ఏలకు పేస్కేల్ జీవోను తక్షణమే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు వరప్రసాద్‌రెడ్డి, జంగయ్యయాదవ్, కుర్మిద్ధ యాదగిరి, రాములుతో పాటు తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు...

**కాలు భాగం నుంచి పాదం వేరు..**

**వెల్దండ, ఆగస్టు 03, ప్రభాతవార్త:**కల్వకుర్తి నుంచి ఆమనగల్లుకు వెళ్తున్న ఆమనగల్లు మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ గోరెటి యాదయ్య వంగూరులో బీఎంఎస్‌ట వైద్య సేవలు అందిస్తున్నారు. కల్వకుర్తి నుంచి గోరెటి యాదయ్య తన ద్విచక్ర వాహనంపై ఆమనగల్లుకు వెళ్తుండగా వెల్దండ మండల కేంద్రంలోని హోటల్ 360 సమీపంలో మంగళవారం రాత్రి 11 గంటల సమయంలో కల్వకుర్తి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో యాదయ్యకు తీవ్ర



గాయాలు కావడంతో పాటు కుడి కాలు భాగం నుంచి పాదం వేరై కొంత దూరంలో పడిపోయింది. విషయం తెలుసుకున్న ఎస్ఐ నర్సింహ్మలు సంఘటన స్థలానికి చేరుకొని చికిత్స నిమిత్తం అంబులెన్స్ ద్వారా కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్య సేవల కోసం హైదరాబాద్‌కు తరలించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## భారీ వర్షాల కారణంగా ఆమరణ నిరాహార దీక్ష వాయిదా:రాచాల యుగంధర్‌గౌడ్

**కొత్తకోట,ఆగస్టు 03 ప్రభాతవార్త:** కానాయపల్లి శంకరం సముద్రం నిర్వాసితుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం దువరకద్ర నియోజకవర్గం కొత్తకోటలో ఈనెల 4వ తేదీన చేపట్టాల్సిన ఆమరణ నిరాహార దీక్షను భారీ వర్షాల కారణంగా వాయిదా వేయిదావేసుకున్నట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాచాల యుగంధర్ గౌడ్ ప్రకటించారు.ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు . రానున్న 3రోజుల పాటు రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాల కురు



స్తాయని వాతారణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు . వర్షాలు తగ్గాయని శాఖ నుండి ఉత్తర్వులు వెలువడిన వెంటనే ఆమరణ దీక్ష తేదీని ప్రకటించడం జరుగుతుందని, ఈ విషయంలో కానాయపల్లి నిర్వాసితులు, కుడి కాలువ ఆయకట్టు రైతులు ఆందోళనకు గురికావద్దని, మీ సమస్యలను పరిష్కరించేంతవరకు ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకు రావడం కోసం ఎటువంటి ఆందోళనకైన, పోరాటాలకైనా, సిద్దమని ఆయన తెలిపారు .

## బాదితులకు నెడ్ క్రాస్ సొసైటీ చేయూత..

**పాన్‌గల్,ఆగష్టు 03 ప్రభాతవార్త:** గత మూడు, నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఇల్లు కోల్పోయిన బాదితులకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచితంగా పంపిన దుప్పట్లు, కవర్లు ఇతర వస్తువులను బుధవారం తహసిల్దార్ కార్యాలయంలో ఎంపీపీ మామిళ్లపల్లి శ్రీధర్ రెడ్డి బాధితులకు పంపిణీ చేయించారు . ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో చేస్తు



న్న కార్యక్రమాలు ఎంతో మందికి ఉపయోగపడుతున్నాయన్నారు . మండలంలోని గ్రామాలలో వర్షాలకు ఇండ్లు కోల్పోయిన బాధితుల జాబితాను సిద్దం చేయాలని రెవెన్యూ అధికారులకు ఎంపీపీ సూచించారు . పూర్తిగా ఇల్లు లేనివారికి డబుల్‌బెడ్ రూం ఇండ్లు మంజూరు అయ్యేవిధంగా ఎమ్మెల్యే బీరం హర్షవర్దన్ రెడ్డి సహకారంతో కృషి చేస్తామని ఆయన హామి ఇచ్చారు . ఇల్లు కోల్పోయిన బాదితుల దరఖాస్తులను పరిశీలించి వెంటనే విచారణ చేపట్టి రెవెన్యూ శాఖ నుంచి అందిచే నగదు సహాయాన్ని మంజూరు చేయాలని సూచించారు . కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ చక్రపాణి, వీఆర్ఏ సురేష్ తదితరులు పాల్గొన్నారు .

## రోడ్లు ఊడ్చి నిరసన తెలిపిన విఆర్ఎలు

**దేవరకద్ర,ఆగస్టు 03 ప్రభాతవార్త :** విఆర్ఎల సమస్యలు పరిష్కరించాలంటూ వారి డిమాండ్లను వెంటనే అమలయ్యే విదంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలంటూ గత తొమ్మిది రోజుల నుండి నిరాహార దీక్ష కొనసాగిస్తున్నామని పదవరోజు రాష్ట్ర విఆర్ఎల సంఘం పిలుపు మేరకు బుదవారం విఆర్ఎలు అందరు కలిసి రోడ్లు ఊడ్చి నిరాహార దీక్ష కొనసాగించాలని పిలుపు రావడంతో దేవరకద్రలోని ఉన్నటువంటి



విఆర్ఎలు అందరం కలిసి రోడ్లు ఊడ్చి సమ్మె,నిరాహార దీక్ష కొనసాగించామని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి విఆర్ఎల సమస్యలు చాలీచాలని జీతాలతో పనులు చేస్తున్నామని ఇతర సమస్యలు ఎన్నో ఇబ్బందులు ఉన్నాయని కావున మా డిమాండ్లకు తక్షణమే ప్రభుత్వం పరిష్కారం ఇవ్వాలని నిరసిస్తూ గురువారం దీక్షలో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి నిరసన తెలియజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో విఆర్ఏ సంఘం అధ్యక్షులు చెన్నకేశవ భాగ్యలక్ష్మి, కళ్యాణి, వెంకట్‌రాములు, సహదేవులు, విఆర్ఎలు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్య శాఖలో ఒకపోస్టుకు ఆహ్వానం

**గద్వాల టౌన్, ఆగస్టు 3, ప్రభాతవార్త:**గద్వాల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పరిధిలోని ఖాళీగా ఉన్న ఒక ఎంపిడమాలజిస్ట్ పోస్టు అవుట్‌సోర్సింగ్ పద్దతిన ఒక సంవత్సరం కాలపరిమితితో ఎన్‌హెచ్‌ఎండి యుఐడిఎస్‌పి ప్రోగ్రామ్ క్రింద భర్తీ చేసేందుకు అర్హుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీహర్ష, జిల్లా వైద్యాధికారి చందునాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 4 నుండి 10వ తేదిలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. మెడికల్ గ్రాడ్యువేట్‌తోపాటు పిజి డిగ్రీ/డిప్లమో ఇన్ ప్రీవెంటివ్ అండ్ సోషల్ మెడిసిన్ పబ్లిక్ హెల్త్ ఎపిడమాలజీలో అర్హత కలిసి రెండు సంవత్సరాల అనుభవం ఉండాలన్నారు. లేదా ఏదైనా మెడికల్ గ్రాడ్యువేట్ ఇన్ పబ్లిక్ హెల్త్ లేదా ఎంఎస్‌సి ఇన్ లైఫ్ సైన్స్‌లో రెండు సంవత్సరాల అనుభవం ఉండాలన్నారు. లేదా ఎంఎస్‌సి ఎపిడమాలజీ అర్హ కలిగి రెండు సంవత్సరాలు పబ్లిక్ హెల్త్ సెక్టార్‌లో పనిచేసిన అనుభవం ఉండాలన్నారు. నెలవారి జీతం రూ.50వేలు ఉంటుందన్నారు. దరఖాస్తులు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో సమర్పించాలని వారు కోరారు.

## యూనియన్ బ్యాంక్‌కు ప్రతిభా పురస్కారం

**అయిజ, ఆగస్టు 3, ప్రభాతవార్త:**

దేశవ్యాప్తంగా ఐదు నెలలకుపైగా ఉన్న బ్రాంచ్‌లలో 113బ్యాంకులు ప్రతిభ పురస్కారం పొందగా అందులో అయిజ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్‌కు ప్రతిభా పురస్కారం దక్కిందని మేనేజర్ ఇర్ఫాన్‌బాష మహ్మద్ బుధవారం విలేకర్ల సమావేశంలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. స్టార్ పెర్ఫార్మర్గా 202122 ఆర్థిక సంవత్సరానికిగాను దీర్ఘకాలిక, స్వల్పకాలిక



రాయితీ రుణాలు అందించడంలోనూ, ఖాతాదారులకు మెరుగైన సేవలందించినందుకు ముంబైలో ఐటిసి గ్రాండ్ పెరల్ నిర్వహించిన సదస్సులో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అండ్ సీఈఓ మనిమేఖలై చేతుల మీదుగా ప్రశంసా పత్రం, జ్ఞాపికను అందుకున్నట్లు తెలిపారు. ఖాతాదారులకు మరింత మెరుగైన సేవలందించేందుకు అయిజ బ్రాంచ్ సిద్ధంగా ఉందని మేనేజర్ తెలిపారు. ఖాతాదారులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి తమ సిబిల్ స్కోర్‌ను పెంపొందించుకోవాలని, వ్యాపారస్థులు కూడా తప్పకుండా ఐటి రిటర్న్ దాఖలు చేసుకోవాలని, తమ వ్యాపార అభివృద్ధికి రుణాల మంజూరిపై తెలిపారు.

# విఆర్ఎల పట్ల ప్రభుత్వం మొండి వైఖరిని వీడాలి..

**-ఈనెల 15 వరకు ప్రభుత్వం స్పందించకుంటే విఆర్ఎల ఉద్యమం ఉధృతం చేస్తాం -రాష్ట్ర విఆర్ఎ జెఎసి కో కన్వీనర్ గోవిందు**

**చిన్నచింతకుంట,ఆగస్టు 03 ప్రభాతవార్త :** విఆర్ఎల పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరిని వీడాలని రాష్ట్ర విఆర్ఎ సంఘాల జెఎసి రాష్ట్ర కో కన్వీనర్ గోవిందు కోరారు. బుధవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట విఆర్ఎలు చేపడుతున్న సమ్మెను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సీఎం కెసిఆర్ అసెంబ్లీ సాక్షిగా విఆర్ఎలకు పేస్కేల్, అర్హత కలిగిన విఆర్ఎలకు పదోన్నతి, 55 సంవత్సరాలు దాటిన విఆర్ఎ కుటుంబంలోని వారసులకు ఉద్యోగ అవకాశాలు ఇస్తామన్న హామీలను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎంగా చంద్రబాబు హయాంలో విఆర్ఎలను రెవెన్యూ శాఖ నుంచి పంచాయతీరాజ్ శాఖకు బదిలీ చేస్తూ తీసుకొచ్చిన 777 జిఓకు వ్యతిరేకంగా విఆర్ఎలు ఉద్యమించి మరల యధావిధిగా రెవెన్యూ శాఖలో విధులు నిర్వహించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చామని ఆయన గుర్తు చేశారు. ఇప్పటికైనా కెసిఆర్ ప్రభుత్వం విఆర్ఎలకు టిఏ, డిఏ



విఆర్ఎల సమ్మెలో మాట్లాడుతున్న రాష్ట్ర విఆర్ఎల జెఎసి కో కన్వీనర్ గోవిందు

ఇచ్చేందుకు జిఓలు ఉన్న వాటిని ఇప్పటివరకు అమలు చేయలేదని ఆయన దుయ్యబట్టారు. విఆర్ఎలు మరణిస్తే దహన సంస్కారాలకు గాను పదివేల రూపాయలు ఇవ్వాలన్న జిఓ ఉన్న ఒక విఆర్ఎ కుటుంబానికి అందలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం విఆర్ఎలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈనెల 15 లోపు ప్రభుత్వం స్పందించకుంటే 15వ తేదీ తర్వాత విఆర్ఎ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన తెలిపారు. కార్మిక, ఉద్యోగ సంఘాలతో చర్చించి విఆర్ఎ సమ్మెలో భాగస్వాములు చేస్తామని, అదేవిధంగా ప్రతిపక్ష పార్టీలకు చెందిన రాష్ట్ర అధ్యక్షులతో చర్చించి విఆర్ఎ సమ్మెలో పాల్గొనాలని కోరుతామని ఆయన తెలిపారు. విఆర్ఎ సమ్మె బుధవారంతో పదో రోజుకు చేరుకుంది. ఈ సమ్మెలో విఆర్ఎల సంఘం మండల అధ్యక్షులు కె. రాములు, దేశన్న, నాగరాజు, భీమన్న, రఘు, శ్యామ్, రాజు, రంగన్న, మణెమ్మ, రాజేశ్వరి, బాలమణి, మైనొద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేస్తామన్న ముఖ్యమంత్రి నిలబెట్టుకోవాలి..

**వాల్మీకి బోయ సంఘాల ఐక్యకార్యచరణ కమిటీ రాష్ట్ర నాయకులు గొంది వెంకటరమణ**

**పాన్‌గల్,ఆగష్టు 03 ప్రభాతవార్త:** వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేరుస్తామని ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ అక్టోబర్16, 2007న వనపర్తి సందర్భంగా బహిరంగసభలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోఆలని వాల్మీకి బోయ సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ రాష్ట్ర నాయకులు గొంది వెంకటరమణ డిమాండ్ చేశారు . బుధవారం ఆయన పాన్‌గల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు, దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడిచిపోయినా వాల్మీకి బోయలలో విద్య, ఉద్యోగ సామాజిక, ఆర్థిక, రాజకీయ స్థితిలో ఎలాంటి మార్పు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు . వాల్మీకి బోయలు గతంలో ఎస్టీలుగా కొనసాగాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఎస్టీ జాబితాలో ఉన్న తమను బీసీలుగా మార్చారని అన్నారు . 2017లో ఏర్పాటు చేసిన డాక్టర్ చెల్లప్ప కమిషన్ ఆధ్యయనంలో ఎస్టీ జాబితాలో



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న వాల్మీకి సంఘం నాయకులు

చేర్చాలని తేలినప్పటికి ప్రభుత్వం ఎందుకు కాలయాపన చేస్తుందో అర్థం కావడం లేదన్నారు . రాజకీయంగా వాల్మీకి బోయలను ఓటు బ్యాంకు రాజకీయాలకు ఉపయోగించుకుంటూ కాలయాపన చేస్తున్న పాలకులకు బుద్ది చెప్పేందుకు వాల్మీకి బోయల సత్తా చాటుతామన్నారు . వాల్మీకి బోయలకు ఎస్టీ హోదా కల్పించాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 4న మండల కార్యాలయాల ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు . గ్రామాల నుంచి వాల్మీకి బోయలు పెద్ద సంఖ్యలో ధర్నా కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు . కార్యక్రమంలో వాల్మీకి బోయ సంఘాల కార్యాచరణ కమిటీ సభ్యులు ఉమ్మల్ల రాములు, రఘుపతి నాయుడు, వెంకటయ్య నాయుడు, శేషయ్య నాయుడు, నాగరాజు నాయుడు, తదితరులు పాల్గొన్నారు .

## మొహరం పండగను శాంతియుతంగా జరుపుకోవాలి:సిఐ

**మక్తల్ ,ఆగస్టు 03 ప్రభాతవార్త :** మొహరం పండగ సందర్భంగా బుధవారం మక్తల్ సర్కిల్ కార్యాలయంలో సిఐ సీతయ్య ఆధ్వర్యంలో మత పెద్దలతో, పీర్ల ఏర్పాటుదారులతో శాంతి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మొహరం పండగను ప్రజలు శాంతియుతంగా కులమతాలకు అతీతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు. (అశ్రుఖనాలు) పీర్లు ఏర్పాటు చేసిన దగ్గర మొదటిరోజు నుండి చివరి వరకు ఆర్గనైజర్స్ తప్పకుండా ఉండి ప్రజకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని పీర్ల చావిడి దగ్గర అపరిచిత వ్యక్తుల కదలితకలను గమనించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేస్తామని, ఎవరైనా అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పీర్ల ఊరేగింపు సమయంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ డైవర్షన్ పాయింట్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రజలు పోలీసు వారికి పూర్తి సహకారం అందించాలని, అత్యవసర సమయంలో దయల్ 100కు కాల్‌చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని సిఐ తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై పర్వతాలు, అన్ని గ్రామాల పీర్ల ఏర్పాటుదారులు, మత పెద్దలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాదమని తెలిసినా.. పట్టించుకోని విద్యుత్ అధికారులు

**మల్దకల్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బిజ్వారం గ్రామంలో బుధవారం ఉదయం 8 గంటలకు భారీ వర్షం కారణంగా పాత మట్టిమిద్దె కుప్ప కూలిపోయింది. దీంతో కరెంటు వైరు ఇంటి ముందున్న రేకులకు తాకడంతో చిన్న నారాయణ కుటుంబం పెద్ద ప్రమాదమే తప్పింది. ఈ విషయంపై గ్రామ లైన్‌మెన్ తేజ నాయక్ సమాచారం ఇవ్వగా సార్ ఇల్లు పడిపోయింది, ఎఫోన్ చేస్తే ఫోన్ లిఫ్ట్ చేయడం లేదని, ఎల్‌సి కోసం అడిగితే ఇవ్వను ఎవరికైనా చెప్పుకో అని తెలిసి తెలియనటున :ఓన్ పెట్టేచేయడం జరిగింది. లైన్‌మెన్ తేజ నాయక్ ఎల్‌సి ఇవ్వడం లేదని మల్దకల్ ఏఈ దుర్గాప్రసాద్‌కు ఫోన్ చేయగా నాకు తెలియదు మీ గ్రామ లైన్‌మెన్‌కు తెలుసు మీరు ఆయనకే ఫక్షన్ చేయండి అంటూ నిర్లక్ష్య సమాధానం ఇస్తూ ఫోన్ కట్ చేశారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల గ్రామస్థులు, బాధిత కుటుంబ సభ్యులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నిర్లక్ష్యపు సిబ్బందిపై చర్యలు తీసుకుని, సమస్యలు త్వరగా పరిష్కారమయ్యేలా చూడాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## వివాహ వేడుకల్లో హాజరైన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

**గద్వాల, ఆగస్టు 3, ప్రభాతవార్త:** గద్వాల పట్టణంలోని పలు వివామ వేడుకలకు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి బుధ వారం హాజరయ్యారు. పట్టణంలోని బృందావన్ గార్డెన్‌లో శ్రీను కుమార్తె వివాహ వేడుకతో పాటు సిఎన్‌జి ఫంక్షన్‌హాల్‌లోని ర్యాలంపాడు టీఆర్ఎస్ నాయకుడు వంకాయల శివరామిరెడ్డి కుమారుడి వివాహాలకు అదేవిధంగా మండల పరిధిలోని శెట్టి ఆత్మకూర్‌గ్రామంలో అనంతకుమార్ వివాహ వేడుకల్లో గద్వాల ఎమ్మెల్యే హాజరై వధూవరులను అక్షింతలువేసి ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంట జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు చెన్నయ్య, ఎంపిపిలు విజయ్, రాజారెడ్డి, జడ్పిటిసి రాజశేఖర్, వైస్ ఎంపిపి సుదర్శన్, వ్యవసాయ మార్కెట్‌యార్డు



వైస్ చైర్మన్ సంజీవులు, ఉమ్మడి జిల్లా కెటిఆర్ యువసేన ప్రధాన కార్యదర్శి కృష్ణకుమార్‌రెడ్డి, కౌన్సిలర్ నాగిరెడ్డి, దౌలు, కృష్ణ, నరహరి శ్రీనివాసులు, మహేష్, నరహరి గౌడు, ఆలయ కమిటి డైరెక్టర్ కమ్మరి రాము, శంకర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**వివాహ వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ దంపతులు**పట్టణంలోని బృందావన్‌గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన 24వ వార్డు కౌన్సిలర్ శ్రీను కుమార్తె అమృత నలేందర్ వివాహ వేడుకల్లో గద్వాల మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్ దంపతులు పాల్గొని వధూవరులను అంతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బాబర్, మున్సిపల్ కౌన్సిలర్లు, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రిలే దీక్షకు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మద్దతు

**ఇటిక్యాల, ఆగస్టు 3, ప్రభాతవార్త:** దినదినాభివృద్ధి చెందుతున్న ఎర్రవల్లి చౌరస్తా గ్రామ పంచాయితీ అని కొత్త మండలంగా ప్రభుత్వం ఏర్పాటు చేయ లని, మండలానికి కావల్సిన అన్ని వసతులు, అర్హతలు ఉన్నాయని జిల్లా గ్రంధాలయ సంస్థల చైర్మన్ పటేల్ విష్ణువర్ధన్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఎర్రవల్లి చౌరస్తా గ్రామ పంచాయితీ కొత్త మండలంగా ప్రభుత్వం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ 14 గ్రామ పంచాయితీల ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షకు బుధవారం జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పటేల్ విష్ణువర్ధన్‌రెడ్డి, అలంపూర్ మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ రాందేవ్‌రెడ్డి మద్దతు పలికారు. బుధవారం మండలంలోని ఆయా గ్రామాల ముస్లిం సోద రులు రిలే దీక్షలో కూర్చొన్నారు. ఈ సందర్భంగా



చైర్మన్ మాట్లడుతూ.. ప్రభుత్వం 10 రోజుల క్రితం రాష్ట్రంలో కొత్త మండలాలను ఏర్పాటు చేస్తున్నట్లు నిర్ణయించగా ఏడాది క్రితమే కొత్త మండలాల కోసం పోరాడుతున్నారన్నారు. అందులో ఎర్రవల్లి చౌరస్తాను చేర్చక పోవడం దురదృష్టకరమన్నారు. 14 పంచాయతీల నుండి ఏకగ్రీవ తీర్మాణం చేవారని, కాపీలను మంత్రులు, అలంపూర్ ఎమ్మెల్యే, కలెక్టర్‌కు మండల సాధన కమిటి నాయకులు వినతిపత్రాల ద్వారా సమర్పించారన్నారు. ప్రభుత్వం ఆలోచించి ఎర్రవల్లి చౌరస్తా గ్రామ పంచాయతీ కొత్త మండలంగా ప్రకటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రవీందర్‌రెడ్డి, మండల సాధన కమిటి నాయకులు రాగన్న, ఆయా గ్రామాల ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## వర్షాన్ని లెక్కచేయకుండా విఆర్ఎల సమ్మె

**ఉట్కూర్,ఆగస్టు 03 ప్రభాతవార్త :** ప్రభుత్వం విఆర్ఎలకు జిఓను వెంటనే విడుదల చేసి పేస్కేల్ ఇచ్చి ఆదుకోవాలని విఆర్ఎల సంఘాలు నారాయణపేట జిల్లా విఆర్ఎ జెఎసి అధ్యక్షుడు రాజప్ప, మండల అధ్యక్షుడు గుడికడి శ్రీనివాస్, ఆ సంఘం నాయకుడు భీమ్‌రావు, తిరుపతి డిమాండ్ చేశారు. బుధవారం రాష్ట్ర కమిటి పిలుపు మేరకు ఉట్కూర్ తహసిల్దార్ కార్యాలయం ముందు విఆర్ఎలు నిరవధిక సమ్మె చేపట్టారు. వర్షం కురుస్తున్నా విఆర్ఎలు వర్షాన్ని లెక్కచేయకుండా దీక్షలో పాల్గొన్నారు. తహసిల్దార్ కార్యాలయం ముందు విఆర్ఎలు నిరవధిక సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ 2020లో



అసెంబ్లీలో విఆర్ఎలకు జిఓను పేస్కేల్ చెల్లిస్తానని హామీ ఇచ్చి నేటి వరకు ఇవ్వలేదని గుర్తు చేశారు. 50 సంవత్సరాలు పైబడి ఉన్న విఆర్ఎలకు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామంలో విఆర్ఎలకు డబుల్ బెడ్‌రూంలు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం తమ సమస్యలను దున్నపోతు మీద వర్షం కురిసినట్లు పదవరోజు నిరవదిక సమ్మె కొనసాగించారు. కార్యక్రమంలో విఆర్ఎలు వెంకటప్ప, సురేష్, గోవింద్, ఆంజనేయులు, జరీనాబేగం, అరుంధతి పాల్గొన్నారు.

## కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటాం...

**వెల్దండ, ఆగస్టు 03, ప్రభాతవార్త:**తమ తోటి స్నేహితుడు ఖాదర్ పాషా అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని తోటి స్నేహితులు భరోసా కల్పించి రూ.15వేల ఆర్థిక



సహాయం అందించారు. తమతో కలిసి చదువుకున్న స్నేహితుడు మన మధ్యలో లేకపోవడం ఎంతో బాధకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బికుమాండ్ల శ్రీనివాసులు, మల్లేష్, చిమ్ముల అల్వాల్‌రెడ్డి, మల్లిఖార్జున, చంద్రశేఖర్, శ్రీనివాసులు, శేఖర్, నాగయ్య, మణిపాల్ తదితరులు ఉన్నారు.

## ఆలయ ఈఓను నియమించండి..

**ప్రజాసంఘాల ఆందోళన**

**జడ్చర్ల,ఆగస్టు 03 ప్రభాతవార్త :** జడ్చర్ల శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయానికి ఈఓను నియమించాలని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ మేరకు బుధవారం దేవాదాయ శాఖ సీనియర్



అధికారికి వినతి పత్రం అందజేశారు. జడ్చర్ల దేవాలయానికి ఈఓను నియమించాలని డిమాండ్ చేస్తూ గతంలో చాలాసార్లు విన్నవించిన పట్టించుకున్న నాథుడు లేడని ఆవేదన వ్యక్తం చేశారు. ఈఓను నియమించి ఆలయ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు తెలుగు సత్తయ్య, అనిల్‌కుమార్, భాగి కృష్ణయ్య, అయ్యన్న, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్‌వో లు రోడ్డు ఊడ్చి నిరసన..



**గోపాల్‌పేట,ఆగస్టు03 ప్రభాతవార్త:** వీఆర్ఓల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చేపడుతున్న నరివధిక సమ్మెలో భాగంగా 10వ రోజు వీఆర్ఓలు రోడ్డు ఊడ్చి నిరసన వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమ్మె చేపట్టి 10 రోజులు గడుస్తున్న ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదని ప్రభుత్వం స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు . జేఏసీ వీఆర్ఏ నాయకులు రమేష్, బాలరాజు, కుమార్, శివారెడ్డి, శ్రీదేవి ఉన్నారు .

## బిడ్డకు తల్లిపాలే శ్రేయస్కరం

**మహ్మదాబాద్,ఆగస్టు 03 ప్రభాతవార్త :** తల్లిపాలే బిడ్డకు అమృతమని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వసీమ్ సుల్తానా అన్నారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మహ్మదాబాద్ మండల కేంద్రంలోని అంగన్‌వాడి సెంటర్‌లో



బుధవారం బాలింతలు, గర్బిణీలకు తల్లిపాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ మాట్లాడుతూ పోతపాలతో బిడ్డలకు డయేరియా, నిమోనియా, చెవి సమస్యలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రతిఏటా ఈ కార్యక్రమం నిర్వహిస్తామని బాలింతలు, గర్బిణీలు ఈ వివరాలను గమనించి పాటించాలని, బిడ్డ పుట్టిన అరగంటలోపే తల్లిపాలు పట్టించాలని సూచించారు. ఆ పాలలో కొలెస్ట్రాల్ అనే పదార్థం ఉంటుందని బిడ్డ ఆరోగ్యానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని వివరించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వసీం సుల్తానా, హెల్త్ సూపర్‌వైజర్స్, ఎడబ్యూటిఎస్ వరలక్ష్మి, గ్రామ సర్పంచ్, అంగన్‌వాడి సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితుడికి ఆర్థిక సహాయం అందజేత..

**వెల్దండ,ఆగస్టు03,ప్రభాతవార్త:**వెల్దండ మండల పరిధిలోని అజిలాపూర్ గ్రామానికి చెందిన రవిగౌడ్ గత నాలుగు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్‌లోని కామినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. బుధవారం ఆమనగల్లు సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేష్‌గుప్త ఆసుపత్రిలో రవిగౌడ్‌ను పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో మాడ్గుల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బన్నె వరుణ్, చలమందగౌడ్, నాగిళ్ల మహేష్, వరికుప్పల గోవర్ధన్, నరేష్‌గౌడ్, రమేష్‌గౌడ్, ఇర్షద్, లక్పతీనాయక్‌తో పాటు తదితరులు ఉన్నారు.



## ఇక వార్డులకు వీఆర్‌ఓలు..!!

**భూత్పూర్ మున్సిపాలిటీకి 11మంది వీఆర్‌ఓల కేటాయింపు..**



**భూత్పూర్,ఆగస్టు3,ప్రభాతవార్త:**ఇది వరకు మండల రెవెన్యూ కార్యాలయంలో పనిచేస్తున్న వీఆర్‌ఓలనుమున్సిపాలిటీలకు బదిలీచేస్తు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసింది.ఇందులో భాగంగా భూత్పూర్ మున్సిపాలిటీకి 11మంది వీఆ ర్‌ఓలను బుధవారం జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు కేటాయిస్తూ ఆదేశాలు జారీ చేశారు. రమేష్,కేశవులు, కుర్మయ్య,బస్వరాజ్,రాములు, బుచ్చమ్మ, పద్మ, వెంకట్‌రెడ్డి,బీచుపల్లి,శీనయ్య,అంజనేయులును భూత్పూర్ మునిసపాలిటీకి కేటాయింయినట్లు మున్సిపల్ కమిషనర్ నూరుల్ నజీబ్ తెలి పారు.

**వార్డు సమస్యలను తక్షణం పరిష్కరించండి : మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్ గౌడ్**

వీఆర్‌ఓలు తమకు కేటాయించిన వార్డులలో విస్తృతంగా పర్యటిస్తు వార్డులలో నెలకొన్న సమస్యల్ని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని మున్సిపల్ చైర్మన్ సత్తూరు బస్వరాజ్‌గౌడ్ వార్డులకు నూతనంగా బాధ్యతలు చేపడుతున్న వీఆర్‌ఓలను ఆదేశించారు.పరిశుభ్రత, పారిశుద్యం,మొక్కల పెంపకం, ఇంటర్నల్ రోడ్లు, వీధిలైట్లు,మంచినీటి సరఫరాపై అధిక దృష్టి సారించాలని చైర్మన్ వీఆర్‌ఓలకు సూచించారు. కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి,నాయకులు సత్తూరు అశోక్‌గౌడ్, దళితరత్న బోరింగ నర్సింహులు, గద్దం రాములు, సత్తూరు సురేష్‌గౌడ్, సత్తూరు రాకేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామి పనులపై సామాజిక తనిఖీ నిర్వహించాలి..

**జిల్లా అదనపు కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్**



**వనపర్తి ప్రతినిధి,ఆగస్టు 03 ప్రభాతవార్త:** బుధవారం సమీకృత జిల్లా కార్యాలయంలో తెలంగాణకు హరితహారం, బృహత్ పల్లె ప్రకృతి వనాలపై సమీక్ష నిర్వహించారు . ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్ మాట్లాడుతూ పూర్తయిన పనులను ఆన్‌లైన్లో అప్లోడ్ చేయాలన్నారు . ఏడు రిజిస్టర్లు నమోదు చేయాలని కూలీల జాబ్ కార్డులను అప్డేషన్ చేయాలని అన్నారు . మొబైల్ ద్వారా కూలీల హాజరు నమోదు చేయాలని తెలిపారు . గ్రామాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించాలని అవసరమైతే కూలీలను అదనంగా నియమించుకొని పనులు పూర్తి చేయాలని ఆయన తెలిపారు . ఈ సమావేశంలో జడ్పీసీఈఓ, డీఆర్డీఓ, డిఎఫ్ఓ, డిప్యూటీ సీఈఓ, ఏపీడీ, డిఎల్‌పీఓ, ఎఫ్ఆర్ఓ, ఉంపీడీఓలు, ఎంపీఓలు, ఏపీఓ, ఈసీ, టీఏ లు పాల్గొన్నారు .

## గిడ్డంగుల కిరాయి మినహాయింపుకై వ్యవసాయ శాఖ మంత్రికి వినతి...



**కల్వకుర్తి,ఆగస్టు 03, ప్రభాతవార్త:**గత సంవత్సరం తెలంగాణ రాష్ట్రంలో ధాన్యం అధికంగా రావడం వల్ల ఆ ధాన్యాన్ని రైస్ మిల్లర్లు ప్రభుత్వ గిడ్డంగులలో నిల్వచేశామని, భారత ఆహార సంస్థ వారు ధాన్యం తీసుకోకపోవడం వలన గిడ్డంగుల కిరాయి రైస్‌మిల్లర్లకు భారంగా మారిందని, నవంబర్ 31వ తేదీ వరకు గిడ్డంగుల కిరాయిలకు మినహాయింపు ఇవ్వాలని నాగర్‌కర్నూల్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జూలూరి రమేష్‌బాబు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం నిల్వలతో పాటు ఈ సంవత్సరం ధాన్యం కూడా ప్రభుత్వ గోదాముల్లో నిల్వ చేశామని, అందువల్ల గిడ్డంగుల కిరాయిలకు మినహాయింపు ఇవ్వాలన్నారు. మంత్రికి వినతి పత్రం అందించిన వారిలో జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు హకీం రాజేష్, ప్రధాన కార్యదర్శి రవికుమార్, కోశాధికారి నవీన్, సమన్వయ కర్త కంది ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## భూత్పూర్ హమాలీల ఛలో హైదరాబాద్..!!

**-సీఐటీయూ ఆధ్వర్యంలో హైదరాబాద్ తరలిన హమాలీలు..**




**భూత్పూర్,ఆగస్టు 3, ప్రభాతవార్త :** హైదరాబాద్‌లో జరిగే హమాలీలు,కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు భూత్పూర్‌కు చెందిన హమాలీలు సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్ల కురుమూర్తి ఆధ్వర్యంలో ఛలో హైదరాబాద్ అంటూ హైదరాబాద్‌కు తరలివెళ్లారు.ఈ సందర్భంగా కురుమూర్తి మాట్లాడుతూ హమాలీలకు సమగ్ర చట్టం చేయాలని,50ఏళ్లు దాటిన ప్రతి హమాలీకి రూ.5వేల పెన్షన్ ఇవ్వాలని,హమాలీలకు ప్రమాద బీమా చట్టం తీసుకురావాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో భూత్పూర్ హమాలీ సంఘం సభ్యులు శ్రీశైలం, యాదయ్య, శ్రీనివాసులు, బాల్‌నాగయ్య,నర్సింహులు, హనుమంతు, శంకర్, మహేష్, భీమయ్య,శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారిణిగా భూత్పూర్ జెడ్పీ హెచ్‌ఎం సంగీత

**సంగీతను సన్మానించిన పీఆర్‌టీయూ నేతలు..**

**భూత్పూర్,ఆగస్టు3, ప్రభాతవార్త :** మండల ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారిణిగా జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం సంగీత నియమితులయ్యారు.గతవారం రోజులుగా భూత్పూర్ మండల వనరుల కేంద్రంలో ఉపాధ్యాయులకు ఎఫ్ఎల్ఎన్ కింద శిక్షణా కార్యక్రమాలు జరుగుతున్నాయి.బుధవారం శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులతో పాటు పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు యాదయ్య,ప్రధాన కార్యదర్శి సత్తూరు బాల్‌రాజ్‌గౌడ్‌లు నూతన నోడల్ అధికారిణి సంగీతను శాలువ, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రాజశేఖర్‌గౌడ్, పీఆర్‌టీయూ తెలంగాణ అధ్యక్షుడు రవిచంచలతో పాటు ఉపాధ్యాయులు సాయిరాం గౌడ్, కృష్ణ,జ్యోతి, స్వర్ణలత పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖాధికారి నాగయ్య హాజరుకాగా ఎంఆర్‌పీలు ఠాగూర్,ఇక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వరప్రధాయిని సీఎం రిలీఫ్ ఫండ్



**కల్వకుర్తి, ఆగస్టు 03, ప్రభాతవార్త:**పేదలకు వరప్రధాయిని సీఎం రిలీఫ్ ఫండ్ అని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. పేద ప్రజలు కార్పొరేట్ స్థాయి వైద్యం పొందడానికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో భరోసానిస్తుందని ఆయన తెలిపారు. కల్వకుర్తి మండలం జీడిపల్లి తాండకు చెందిన నిర్మలకు మంజూరైన రూ.15 వేల చెక్కును బాధితురాలికి బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ వల్ల ఎంతో మంది నిరుపేదలు లబ్ధి పొందారని, నిరుపేదలు ఎంతో ధైర్యంగా కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ప్రాణాలతో జీవిస్తున్నారని ఆయన తెలిపారు. ప్రమాదాల్లో గాయపడ్డవారు, అనారోగ్యాలతో బాధపడుతున్న వారు కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ఆర్థిక సహాయం కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు ధరఖాస్తు చేసుకునే అవకాశాన్ని సీఎం కల్పించారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సామ మనోహర చెన్నకేశవులు, వైస్ ఎంపీపీ గోవర్ధన్, నాయకులు రాజు, వెంకటయ్య, నరసింహ, శ్రీనివాస్, శ్రీనునాయక్ తదితరులు ఉన్నారు.

## చలో ఢిల్లీని జయప్రదం చేయండి

**ఇటిక్యాల, ఆగస్టు 3, ప్రభాతవార్త:** దళితులకు 12 శాతం రిజర్వేషన్ వర్గీకరణ చేపట్టాలనే డిమాం డ్‌తో ఆస్టు 8,9,10 తేదీలో జంతర్‌మంతర్‌వద్ద నిరసన దీక్ష, మహా ధర్నా నిర్వహిస్తుండగా.. ఈ కార్యక్రమానికి దళితులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని జోగుళాంబ గద్వాల జిల్లా మాదిగ జెఎసి అధ్యక్షుడు తిప్పన్న పిలుపునిచ్చారు. ఆయన మాట్లాతూ.. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే వంద రోజల్లో దళితులకు 12 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చారని, 8 సంవత్సరాలవుతున్నా పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టడంలేదన్నారు. అలాగే సీఎం కెసిఆర్, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి కలిసి ఢిల్లీలో ప్రధాని కలవడానికి సమయం ఇవ్వడం లేదన్నారు. మురలి పాటు ఢిల్లీలో చేపట్టిన మహా ధర్నాకు జిల్లా నుండి దళితులు, మేధావులు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. అనంతరం చలో ఢిల్లీ కార్యక్రమ కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్ర మంలో మహేష్, భీమన్న, రాజు, అనిల్, సునిల్, శివ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన

**అయిజ, ఆగస్టు 3, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ఐసిడిఎస్ సిడిపిఓ కమలాదేవి, సూపర్‌వైజర్ యామినిల ఆధ్వర్యంలో గర్భిణీస్త్రీలు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. ఆగస్టు మొదటి వారంలో తల్లిపాల వారోత్సవాల వారోత్సవాలు నిర్వహణ కాబోయే తల్లుల్లో, సమాజంలో తల్లిపాల ప్రాముఖ్యలపై అవగామన కల్పించడమే ఈ కార్యక్రమ ఉద్దేశమన్నారు. ఈ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యల గురించి వివరించారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ప్రజల్లో అవగాహన పెంచేలా కార్యక్రమాలు ప్రతి గ్రామంలో, ప్రతి అంగన్‌వాడీ కేంద్రం పరిసరాల్లో ఆగస్టు 7 వరకు నిర్వమించాలని, అందరు అంగన్‌వాడీ టీచర్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలరక్ష భవన్ కోఆర్డినేటర్ హేమలత, జిల్లా బాలల రక్షణ అధికారి నర్సింహా, మండలంలోని అంగన్‌వాడీ టీచర్లు, ర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

# పేదల భూములు లాక్కుంటే ఊరుకునేది లేదు..

**-ఎక్కడ చూసిన టీఆర్ఎస్ నాయకుల భూ కబ్జాలే...**
**-ఊర్కొండ గేటు వద్ద షాపుల జోలికి వస్తే చూస్తూ ఊరుకొము...**
**-భూ కబ్జాలపై పోరాడుతా...**

**ఊర్కొండ, ఆగస్టు 03, ప్రభాతవార్త:**టీఆర్ఎస్ నాయకులు రియల్ దందాలు చేసుకొండి కానీ దౌర్జన్యంగా పేదల భూములు లాక్కుటామంటే చూస్తూ ఊరుకునేది లేదని జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసిన టీఆర్ఎస్ నాయకుల అవినీతి కంపు కొడుతున్నదని, భూ కబ్జాలకు పాల్పడుతున్న టీఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అడ్డుకుంటామని, పేదల పక్షాన పోరాడుతామన్నారు. బుధవారం ఊర్కొండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాధారం గ్రామ సర్పంచ్ ధ్యాప నికిల్‌రెడ్డితో కలిసి మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ మాట్లాడుతూ... పేదల భూములు లాక్కొని వెంచర్లు చేయడం మానుకోవాలని టీఆర్ఎస్ నాయకులకు హితవు పలికారు. టీఆర్ఎస్ నాయకుల భూ కబ్జాలు రోజు రోజుకు మితిమిరిపోతున్నాయని, టీఆర్ఎస్ ప్రజా ప్రతినిధుల అండదండలు చూసుకొని పేదల భూములను టార్గెట్ చేస్తూ రియల్ దందాలు చేసుకుంటూ పేదవారి కడుపులు కొడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఊర్కొండ గేటు వద్ద చిరు వ్యాపారులు ఎన్నో ఏళ్లుగా షాపులు నిర్వహించుకొని జీవనోపాధి పొందుతున్నారని, తమ స్వంత స్వలాభాల కోసం చిరు వ్యాపారులను భయభ్రాంతులకు గురి చేసి ఇబ్బందులు పెడితే చూస్తూ ఊరుకొమని ఆయన హెచ్చరించారు. మండలంలో చేపట్టిన భూ కబ్జాలపై పోరాడుతామని, పేదలకు అన్యాయం జరగకుండా అన్ని వేళలా వారికి అందుబాటులో ఉంటామన్నారు.భూకబ్జాలకు పాల్పడే వారికి రాబోయే రోజుల్లో చట్టపరంగా చర్యలు తీసుకునే విధంగా ఉన్నతాధికారులను కలిసి



మండలంలో నెలకొన్న భూ కబ్జాలపై
మాజీ ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేస్తున్న మండల వాసులు

వినతి పత్రాలు సమర్పిస్తామని, చర్యలు తీసుకోని యెడల ఉద్యమాలు ప్రారంభిస్తామన్నారు. మండలంలో నెలకొన్న భూ కబ్జాలపై మండల వాసులు మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్‌కు వ్రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. అంతకు ముందు కాంగ్రెస్ పార్టీలో చేరి మొదటిసారి మండలానికి మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ రావడంతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ధ్యాప నికిల్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ఊర్కొండ గేటు వద్ద పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. గేటు నుంచి భారీ బైక్ ర్యాలీతో బయలుదేరగా మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు డప్పు మేళాలతో స్వాగతం పలికి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అక్కడి నుంచి శ్రీ అభయాంజనేయస్వామి ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**వీఆర్ఎలకు సంఘీభావం...**

వీఆర్ఎల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ పేర్కొన్నారు. ఊర్కొండ మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో రిలే నిరాహార దీక్షలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మద్దతు పలికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీఆర్ఎలు రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో క్రింది స్థాయి ఉద్యోగులుగా పనిచేస్తున్నారని ఆయన అన్నారు. అత్యంత తక్కువ జీతంతోనే కొన్నేళ్లుగా పనిచేస్తున్నారని తెలిపారు. వీఆర్ఎలు గౌరవంగా బ్రతకాలని, వారికి కూడా పేస్కేల్ ఇస్తామని ప్రభుత్వం గతంలో ప్రకటించిందని గుర్తు చేశారు. ముందు ప్రకటించిన విధంగా వీఆర్ఏలకు పేస్కేల్ జీవోను తక్షణమే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.వీఆర్ఎలు నిర్వహించిన వంటావార్పులో పాల్గొని వీఆర్ఎలతో కలిసి భోజనం చేశారు.

**మాజీఎమ్మెల్యే ఎర్రశేఖర్ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్‌లో చేరిక...**

టీఆర్ఎస్, బీజేపీ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వలసలు ప్రారంభమయ్యాయని, టీఆర్ఎస్‌లో కుటుంబ పాలన, బీజేపీ పార్టీ ప్రజలను రెచ్చగొట్ట మతతవ్వ రాజకీయాలు చేస్తున్నాయని మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ పేర్కొన్నారు. టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో పూర్వ వైభవం రానుందని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన షబ్బీర్, కుమ్మరి కృష్ణయ్యతో పాటు పలువురు నాయకులకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ యువజన విభాగం మండల అధ్యక్షులు కంఠం విజయుడు, సేవాదల్ మండల అధ్యక్షులు గణేష్, సేవాదల్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదయ్య, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు శేఖర్‌గౌడ్; టౌన్ ప్రెసిడెంట్ ఆరిఫ్, కాంగ్రెస్ నాయకులు శ్యాంసుందర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, వెంకటయ్యగౌడ్, అయ్యూబ్ పాషా, మనోహర్‌రెడ్డి, రమేష్‌నాయక్, గోపాల్, శ్రీనివాస్, మధుసూదన్‌రెడ్డి, బోయ రవి, రఫిక్, మైసయ్య, జంగారెడ్డి, జగదీష్, రాఘవేందర్, శ్రీనివాస్, బంగారయ్య, రాధకృష్ణ, ఆదినారాయణ తదితరులు ఉన్నారు.

## మన ఊరు మనబడి నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి:కలెక్టర్ శ్రీహర్ష

**గద్వాల ప్రతినిధి,ఆగస్టు 3 ప్రభాతవార్త :** మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా గుర్తించిన నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. బుధవారం అలంపూర్ మండలం లింగనవాయి, భీమవరం, గొందిమల్ల, ఉండవల్లి మండలంలోని క్యాతూరు, పుల్లూరు, బొంకూరు గ్రామాలను జిల్లా కలెక్టర్ పర్యటించి మన ఊరు మనబడి క్రింద నిర్మిస్తున్న నిర్మాణాలను పరిశీలించారు. ఉండవల్లి మండలంతో పాటు తక్కశిల గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలను సందర్శించారు. ఇందులో భాగంగా అక్కడ జరుగుతున్న మన ఊరు మనబడి కార్యక్రమంలోని పనులను పరిశీలించారు. ఎస్ఎంసి ఛైర్మన్‌లు, ఉపాధ్యాయులతో మాట్లాడారు. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. పాఠశాల భవనంలోని తరగతి గదులను పరిశీలించారు. ఉండవల్లి ప్రభుత్వ పాఠశాలలోని తరగతి గదులకు కిటికీలు ఏర్పాటు చేయాలని సూచించారు. పాఠశాల ఆవరణలో ఒకచోట వర్షంనీరు నిల్వ ఉండడంతో గ్రావెల్ వేయించాలని సర్పంచ్ రేఖకు సూచించారు. ఉండవల్లి ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న రెండు అంగన్‌వాడి కేంద్రాలను తనిఖీ చేశారు. అంగన్‌వాడి టీచర్లతో మాట్లాడి అక్కడ సమస్యలపై ఆరా తీశారు. అంగన్‌వాడి కేంద్రాన్ని పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. రిజిస్టర్లను పరిశీలించి శ్యామ్, మామ్ చిన్నారుల గురించి ఆరా తీశారు. చిన్నారుల తల్లులతో ప్రతి బుధవారం నిర్వహించాల్సిన సమావేశంపై ఆరా తీశారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా ఏ పనులు నిర్వహిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఉండవల్లి ప్రభుత్వ పాఠశాల వద్ద నిర్మిస్తున్న మరుగుదొడ్లను పూర్తి చేయాలని సర్పంచ్‌కు సూచించారు. క్యాతూరు గ్రామంలో పిహెచ్‌సి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. పుల్లూరు, గొందిమల్ల గ్రామాలలో బృహత్ పల్లె ప్రకృతివనాన్ని సందర్శించి మొక్కలు విరివిగా నాటాలని ఆదేశించారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ నరేందర్, అంగన్‌వాడి సూపర్‌వైజర్ అస్మా, పిఓ పద్మావతి, ఉపాధ్యాయులు రాణి లీలావతి, మమత, పంచాయతీ కార్యదర్శులు ఎస్ఎంసి ఛైర్మన్ నరసింహ, అంగన్‌వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



మన ఊరు మనబడి కింద
నిర్మిస్తున్న నిర్మాణాలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

## సీఎం సహాయ నిధి పేదల పాలిట వరం:ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి, ఆగస్టు 03, ప్రభాతవార్త:**పేద ప్రజలు అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం అధునాతనమైన వసతులతో కూడిన కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజల పాలిటవరమని మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.కల్వకుర్తికి చెందిన నారాయణరెడ్డికి మంజూరైన రూ.1,50లక్షలు, చారకొండకు చెందిన మణిరత్నంకు చెందిన రూ.1లక్ష, జుపల్లికి చెందిన సరితకు మంజూరైన రూ.60వేలు, కుప్పగండ్లకు చెందిన సత్తయ్యకు మంజూరైన రూ.26వేలు, తలకొండపల్లి మండలం అంతారం గ్రామానికి టి.శేఖర్‌గౌడ్‌కు మంజూరైన రూ.14,500లు, కృష్ణయ్యకు రూ.19వేలు, వరలక్ష్మికి రూ.16వేలు, కిషన్‌కు మంజూరైన రూ.40వేలు, శంకర్‌కు మంజూరైన రూ.10వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరప్రధాయినిగా నిలుస్తోందన్నారు. ప్రమాదాల్లో గాయపడ్డవారు, అనారోగ్యాలతో బాధపడుతున్న వారు కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ఆర్థిక సహాయం కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు ధరఖాస్తు చేసుకునే అవకాశాన్ని సీఎం కల్పించారన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ వల్ల ఎంతో మంది నిరుపేదలు లబ్ధి పొందారని, నిరుపేదలు ఎంతో ధైర్యంగా కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ప్రాణాలతో జీవిస్తున్నారని ఆయన తెలిపారు. సీఎం కేసీఆర్ మనిషి కాదు... మహాశక్తి అని ఆయన పేర్కొన్నారు. కార్యాక్రమంలో ఆయా మండలాల నాయకులు తదితరులు ఉన్నారు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్సీ

## నెంబర్‌ప్లేట్ సరిగాలేని వాహనాలపై స్పెషల్‌డ్రైవ్

**గద్వాల, ఆగస్టు 3, ప్రభాతవార్త:** గద్వాల పట్టణంలోని కృష్ణవేణి చౌరస్తా తదితర ప్రాంతాల్లో గద్వాల ట్రాఫిక్ ఎస్సై విజయభాస్కర్ తన సిబ్బందితో కలిసి బుధవారం నెంబరుప్లేటు లేని వాహనాలపై, నెంబరుప్లేటు సరిగా లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రంక్అండ్రైవ్, విత్‌ఔట్ నెంబరు, నెంబరుప్లేటు సరిగాలేని వాహనాలు, మైనర్ డ్రైవింగ్‌పై కేసులు నమోదు చేశారు. ఎక్కువగా చలాన్లు పెండింగ్‌లో ఉన్న వాహనాలను గుర్తించి జరిమానా కట్టించడం జరిగిందన్నార. పత్రాలు లేని వాహనాలకు చలాన్ విధించడం జరిగిందన్నారు. ప్రతి వాహనదారుడు రోడ్డు నిబంధనలు పాటిస్తూ వాహనాన్ని నడపాలని, రవాణా శాఖ ఉత్తర్వు మేరకు నెంబరుప్లేటు వాహణాలకు బిగించుకోవాలని, తరచుగా నెంబరుప్లేటు లేని వాహనాలు అతివేగంగా వెళ్తూ ప్రమాదాలకు గురవుతున్నాయన్నారు. నెంబరుప్లేటు లేని వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది బలరామ్, మోహన్, కృష్ణ నాయుడు పాల్గొన్నారు.



చలాన్లు విధిస్తున్న ట్రాఫిక్ ఎస్సై

## దేవరకద్రలో కురిసిన భారీ వర్షం

### - వర్షం వచ్చిందంటే కూరగాయల మార్కెట్లో చిత్తడే

**దేవరకద్ర,ఆగస్టు 3 ప్రభాతవార్త :** వర్షం వచ్చిందంటే చినుకు పడితే చాలు చిత్తడిగా మారుతుంది. కూరగాయల మార్కెట్ వ్యాపారం బుధవారం మండల కేంద్రంలోని మార్కెట్ సంత సందర్భంగా చుట్టుపక్కల ఉన్నటువంటి రైతులు మహిళలు పెద్ద ఎత్తున చిరు వ్యాపారస్తులు దేవరకద్రకు కూరగాయలు ఇతర వస్తువులు విక్రయించడానికి తరలివస్తుంటారు. కాని దేవరకద్రలో చినుకు పడిందంటే చిత్తడిగా మారుతుంది. బుదవారం రెండు గంటల పాటు భారీ వర్షం కురవడంతో కూరగాయల వ్యాపారులు, చిరు వ్యాపారులు ఎక్కడికక్కడే వర్షంలో తడుచుకుంటూ వ్యాపారం కొనసాగిస్తున్నారు. మహిళలు, రైతులు తమ దగ్గర ఉన్న కవర్లు, గొడుగులు పట్టుకుని వర్షంలో వ్యాపారం కొనసాగించారు. మార్కెట్లో కూరగాయల వ్యాపారులకు ఎండాకాలం, వర్షాకాలంలో ఇబ్బందులు లేకుండా షెడ్లు ఏర్పాటు చేయాలని మహిళలు, రైతులు కోరుతున్నారు. కావున అధికారులు, పాలకులు స్పందించాలని కోరుతున్నారు.





## కొత్తకోటలో భారీ వర్షం..

**చౌరస్తాలో రోడ్డుపై పొంగిపొర్లుతున్న డ్రైనేజీ..**



**కొత్తకోట,ఆగస్టు 03 ప్రభాతవార్త:**కొత్తకోట పట్టణంలో బుధవారం సాయంత్రం భారీ వర్షం కురిసి రోడ్లపై డ్రైనేజీ నీరు పొంగి పొర్లుతుండడంతో రాకపోకలకు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు . చౌరస్తాలోని రహదారుల ఇరువైపులా డ్రైనేజీ పనులు చేసి డ్రైనేజీ నీరు రోడ్డు పై పారకుండా నివారించాలని పలువురు కోరుతున్నారు . గత మేజర్ గ్రామపంచాయితీ హయంలో డ్రైనేజీ సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి విస్తరించారు కాని పనులు చేపట్టలేదు . ప్రస్తుతం ఉన్న నూతన మున్సిపల్ చైర్మెన్ డ్రైనేజీ నిర్మాణం చేసి మురుగు నీరురోడ్డు పై ప్రవహించకుండా చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు .

## అయ్యప్ప దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తా : డీఎస్పీ

**మూసపేట,ఆగస్టు 03 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని హరహర సంకల్ప సిద్ద అయ్యప్ప క్షేత్రంను మంగళవారం డీఎస్పీ కిసాన్ అయ్యప్ప దర్శనం చేసుకుని ఆలయ అభివృద్ధి పనులను చూసి సంతోషం వ్యక్తం చేస్తూ దేవాలయ అభివృద్ధిలో తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆలయ కమిటి సభ్యులకు చెప్పారు. ఆలయ కమిటి సభ్యులు డీఎస్పీని శాలువాతో సత్కరించి అయ్యప్ప ఆశీస్సులు ఎల్లప్పుడు ఉండాలని అయ్యప్పస్వామిని వేడుకున్నారు. ఆలయ అధ్యక్షులు తిరుపతయ్యగౌడ్, మచ్చేందర్, కొండయ్య, భాస్కర్‌గౌడ్, ఉమ్మడి మండల మాజీ ఎంపిపి రామన్‌గౌడ్, శ్రీనివాసులు, మధు, యాదయ్యశెట్టి పాల్గొన్నారు.

## వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

**ధన్వాడ, ఆగస్టు 03 ప్రభాతవార్త :** వాల్మీకి బోయ కులస్తులు బుధవారం ఉదయం ధన్వాడ తహసిల్దార్ కార్యాలయం దగ్గర ధర్నాకు పిలుపునిచ్చారు. వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చే వరకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు బోయ బాలరాజ్, టౌన్ అధ్యక్షులు బోయ వెంకట్రాములు, నాగేష్, బి. నర్సింలు, బి. బాలక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే



**గద్వాల, ఆగస్టు 3, ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా పెబ్బేరులో కొల్లాపూర్ రోడ్డు సమీపంలో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ సరోజిని మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి దంపతులు బుధవారం ప్రారంభించారు. అంతకు ముందు ఎమ్మెల్యేకు డాక్టర్ భరత్‌కుమార్‌రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి ఢిల్లీ అధికార ప్రతినిధి మందా జగన్నాధం హాజరయ్యారు. కార్యక్రమ అనంతరం ఎమ్మెల్యే దంపతులకు శాలువాతో ఘనంగా సత్కరించారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి...

**కల్వకుర్తి,ఆగస్టు 03, ప్రభాతవార్త:**జడ్చర్ల-దేవరకొండ ప్రధాన రహదారిపై కొండారెడ్డిపల్లి గేటు సమీపంలో ఆగి ఉన్న లారీని మరో లారీ ఢీకొన్న సంఘటనలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే... దేవరకొండ నుంచి వస్తున్న లారీ కొండారెడ్డిపల్లి గేటు సమీపంలో ఆగి ఉన్న లారీని వెనుక వైపు నుంచి ఢీకొట్టడంతో లారీలో ఉన్న నారాయణపేట జిల్లా మక్తల్ మండలం జక్లేర్ గ్రామానికి చెందిన సోమప్ప అక్కడికక్కడే మృతి చెందాడు. సోమప్ప వృత్తిరీత్య గొర్రెలు కాస్తూ జీవనం కొనసాగించేవాడని, గొర్రెలు కాస్తూ తిరుగు ప్రయాణంలో ఇంటికి వెళ్లడానికి లారీలో వస్తుండగా వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గేటు సమీపంలోకి రాగానే ఆగి ఉన్న లారీని ఢీకొట్టడంతో సోమప్ప మృతి చెందాడు. మృతుని భార్య ఊటల రామమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఏకథాటిగా కురుస్తున్న వర్షానికి.. పొంగి ప్రవహిస్తున్న వాగులు, వంకలు

**గట్టు,ఆగస్టు3,ప్రభాతవార్త :**గట్టు మండల పరిధిలో ఏకధాటిగా కురుస్తున్న వర్షాలకు లింగాపురం, ఇందువాసి, బోయలగూడెం, చిన్నోనిపల్లి గ్రామాల సమీపంలోని వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. దీంతో వివిధ పనుల నిమిత్తం గ్రామాల నుండి వెళ్లాల్సిన వారికి తీవ్ర ఇబ్బందిగా మారింది. ఉధృతి ఎక్కువ ఉండడంతో పలు గ్రామాల్లోని ప్రజలు వాగుదాటి రాలేని పరిస్థితి నెలకొంది. ఏకధాటి వర్షానికి మిరప, పత్తి పంట పొలాల్లో నీరుచేరి పంటనష్టం వాటిల్లింది. తుప్పెట్లమొర్సు శివారులోని కల్వర్టు దగ్గర పొలంలోకి నీరు చేరడంతో సీడుపత్తి పంటకు తీవ్ర నష్టం కలిగిందని రైతులు వాపోయారు.

## పాఠశాలలో బాల స్వాస్థ్య కార్యక్రమం

**కెటిదొడ్డి, ఆగస్టు 3, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో బాల స్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా బుధవారం 300 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఐదవ తరగతి విద్యార్థులకు టిడి వ్యాక్సిన్ మొత్తం 35 మంది విద్యార్థులకు ఇవ్వడం జరిగిందన్నారు. జలుబు, దగ్గు, జ్వరం లక్షణాలు ఉన్న విద్యార్థులకు ఉచితంగా మాత్రలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి పరిశుభ్రతను పాటించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు రవికుమార్, నిచల, ఎఎన్ఎం ఊర్మిళ, ప్రధానోపాధ్యాయులు మురళీధర్, సర్పంచ్ పావని, వీరేష్, ఎంపిటిసి బీసన్న, విద్యాకమిటి చైర్మన్ సురేష్, ఉపాధ్యాయులు సురేందర్, ప్రణీత పాల్గొన్నారు.